నేటి దినపత్రిక
సూర్య
శుక్రవారం 2 ఫిబ్రవరి 2024
పేజీలు 11
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్



## డాన్ ఆగడాలు

# అరికట్టేది ఎవరు..?

**ఏండీయు వాహనాలు తనిఖీలు లేవా?** | **సివిల్ సప్లై జాడేది...?** | **విజిలెన్స్ దాడులు ఎక్కడ..?**

**తిరువూరు మేజర్ న్యూస్ :** తిరువూరు మండలంలో అక్రమ రేషన్ బియ్యం తందాపై విజిలెన్స్, సివిల్ సప్లై సంబంధిత శాఖల అధికారులు కొందరు మౌనంగా ఉండడంపై పలు ఆరోపణలు బలంగా వినిపిస్తు న్నాయి. తిరువూరును అడ్డాగా చేసుకొని పేదల బియ్యమును దర్జాగా సొమ్ము చేసుకుని కోట్లు గడిస్తున్నారు. అధికారులు నామమాత్రంగా తనిఖీలు చేసి పట్టుకున్నప్పటికీ అక్రమ రేషన్ దందాను పూర్తిగా అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారని చెప్ప వచ్చు, అధికారులే డాన్‌కు సహకరిస్తున్నారన్న ఆరో పణలు పుష్కలంగా వినిపిస్తున్నాయి. గత 15 సంవత్సరాల నుండి అధికారులు కనుసనల్లోనే ఆ డాన్ దందా సాగుతుందని బహిరంగ విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. అక్రమ రేషన్ దందాను కొనసాగించడంలో తిరువూరులో నెంబర్ వన్‌డాన్‌గా పేరు తెచ్చుకున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. అధికారులు ఆమ్యామ్యాలకు అలవాటు పడి దందాకు పరోక్షంగా ప్రత్యక్షంగా సహకరిస్తున్నారన్న 2



## గుంటూరు జిల్లా ఎస్పీగా తుషార్ డూడి

**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా నూతన ఎస్పీగా తుషార్ డూడి గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం జిల్లా ఎస్పీగా ఉన్న ఆరిఫ్ హఫీజ్ నుండి జిల్లా ఎస్పీ కార్యాలయంలో డూడి బాధ్యతలు తీసుకున్నారు. మొదటిగా ఎస్పీ మిగతా 2లో...

## అవనిగడ్డ వైసీపీ ఇన్చార్జిగా డాక్టర్ సింహాద్రి



- ప్రముఖ క్యాన్సర్ డాక్టర్‌గా పేరుగడించిన డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్
- డాక్టర్ సింహాద్రి అవనిగడ్డ నియోజకవర్గంలో అందరికీ సుపరిచితులే
- దివంగత మంత్రి సింహాద్రి సత్యనారాయణరావు తనయుడే చంద్రశేఖర్

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జిగా 2 లో

## చిరంజీవితో తోట చంద్రశేఖర్ భేటీ

### పలు రాజకీయ అంశాలపై చర్చ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** కేంద్ర మాజీ మంత్రి కొణిదెల చిరంజీవితో ఏపీ బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ భేటీ అయ్యారు. చిరంజీవికి పద్మ విభూషణ్ పదివి లభించటం పట్ల ఆయనకు తోట శుభాకాంక్షలు తెలిపారు. సినీ వినీలా కాశంలో స్వయం కృషితో అంచె లంచెలుగా ఎదగడంతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు చిరంజీవి తెలుగు ప్రజలకు చేరు వయ్యారని తోట కొనియాడారు. తోట జనసేనలో చేరుతారన్న విస్తృత ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో వీరిరువురి కలయిక ప్రాధాన్యతను సంతరించుకుంది. 2లో..

### సలహాదారుల ఖర్చు

# అక్షరాలా రూ.680 కోట్లు

- సజ్జల కోసం పెట్టిన ఖర్చు రూ.140కోట్లు
- వీరి జీతభత్యాలు ఏ పద్దు కింద చెల్లిస్తున్నారు?
- సలహాదారుల పేర్లయినా సీఎంకి తెలుసా?
- ప్రజాధనమంతా సలహాదారుల పాలు
- కేంద్ర మధ్యంతర బడ్జెట్ స్వాగతిస్తోందన్న పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** 'వైసీపీ ప్రభుత్వం సలహాదారులకు పెట్టిన ఖర్చు అక్షరాలా రూ.680 కోట్లు. ఇందులో ప్రధాన సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి కోసం రూ.140 కోట్లు ఖర్చు చేశారని జనసేన పార్టీ పిఎసిఎస్ చైర్మన్ నాదెండ్ల మనోహర్ విమర్శించారు. మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## సలహాదారుల ఖర్చు అక్షరాలా రూ.680 కోట్లు

గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంత భారీగా ప్రజాధనాన్ని వెచ్చించి ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ సలహాదా రులు ఈ ప్రభుత్వానికి ఇచ్చిన సలహాలు ఏమిటో. చెప్పాలని నిలదీశారు.. ఆ సలహాల వల్ల తీసుకున్న నిర్ణయాలు, వాటి వల్ల అందిన అభివృద్ధి ఫలాలు.. అసలు ఎవరికి ఎంత మొత్తం ఖర్చు చేశారో ప్రభుత్వం శాసనసభ సమావేశాల్లో సమాధానం చెప్పాలని నాదెండ్ల మనో హర్ డిమాండు చేశారు.. సుమారుగా 89 మంది సలహాదా రులు ఉన్నారు... ఈ ముఖ్యమంత్రికి తన ప్రభుత్వంలో సలహాదారులు ఎంత మంది ఉన్నారో, వారి పేర్లేమిటో కూడా తెలియదన్నారు. అసలు ఈ సలహాదారుల వివరా లను ప్రభుత్వం అత్యంత రహస్యంగా ఎందుకు ఉంచుతుందో కూడా బయటపెట్టాలని కోరారు. ఈ సందర్భంగా నాదెండ్ల మాట్లాడుతూ " ఇబ్బ డిముబ్బడిగా, ఏ అర్హత లేకు న్నా వైసీపీ ప్రభుత్వం నియమించిన సలహాదా రుల విషయంలో ప్రభుత్వం మొదట్లోనే కేసును ఎదుర్కొంది. సలహాదారుల సంఖ్య చూసి జిల్లా కలెక్టర్లకు కూడా సలహాదారు లను నియమిస్తారేమో అని హైకోర్టు ఆశ్చర్యపోయింద నీ గుర్తు చేశారు... ప్రభుత్వం ఆయా శాఖలవా రీగా ఏ నిర్ణయం తీసుకున్నా, సలహాదారులను అడిగే తీసుకుంటు న్నామని తెలిపింది. ప్రభుత్వం వారి వివరాలను మాత్రం బయటపెట్టలేదన్నారు

**సలహాలతో తీసుకువచ్చిన పాలసీలు ఏమిటి?**

సలహాదారులు సైతం సీఎంని, ప్రభుత్వ అధికారులను కలవలేని దౌర్భాగ్య పరిస్థితి ఉం ది. దీంతోనే వైసీపీ నియమించిన సలహాదారుల్లో కొందరు రాజీపడలేని వ్యక్తులు ఉ న్నారు. వారు రాజీనామా చేసి వెళ్లిపోయారు. సుభాష్ గార్గ్, శ్రీ రామచంద్రమూర్తి, జు ల్ఫీ లాంటి వారు ఈ ప్రభుత్వంలో తమ సలహాలు ఎవరూ వినేవారే లేరని తెలుసుకొని వెళ్లిపోయారు. అయితే వైసీపీ ప్రభుత్వంలో తమ అనుకున్న వారి కోసం వేతనాలు, వా రి ఖర్చులు, ఇతర సిబ్బంది ఖర్చుల కోసం రూ.680 కోట్లు వెచ్చించారు. వీరి ఇచ్చిన సలహాలు ఏమిటో, దానివల్ల తీసుకున్న పాలసీలు ఏమిటో ప్రజలకు తెలపాలన్నారు.

**సమాంతర పాలన కోసమేనా?**

అసలు ఇప్పటికీ ఎంత మంది సలహాదారులున్నారు, వారికి నెలవారీ అవు తున్న ఖర్చు లు, వారిచ్చిన సలహాలు, సూచనలపై ప్రజలకు ప్రభుత్వం శాస నసభ వేదికగా సమా ధానం చెప్పాలి. 89 మంది సలహాదారుల్లో సీఎంకి ఎంత మంది తెలుసో కూడా చెప్పా లి. హైకోర్టు కూడా ఇది అనవసర ఖర్చు, అవసరం హంగామా అని ప్రభుత్వ తీరును తప్పుపట్టింది. ప్రభుత్వంలో ఎంతో మెరికల్లాంటి అధికారులను, మంత్రులను ఉపయో గించుకోకుండా ప్రభుత్వం కావాలనే వారిని పక్కన పెట్టింది. సమాంతర పాలన తీసుకు వచ్చేందుకు రూ.680 కోట్లు దానికి వెచ్చించడం అంటే మాటలు కాదు. దీనిపై సమగ్ర విచారణ జరగాలి. అసలేం జరిగిందో ప్రజలకు తెలియాలి. వీరికి ఏ పద్దు కింద జీతాలు, అలవెన్సులు, ఇతర ఖర్చులను చేశారో సమా ధానం చెప్పాలి. ఒక ముఖ్య సలహాదారుకి రూ.140 కోట్లు ఖర్చు చేయడంలో ఆంతర్యం ఏమిటో కూడా ప్రజలకు తెలియాలి. ఐబీ సిల బస్ ద్వారా అద్భుతాలు జరిగిపోతున్నట్లు ప్రభుత్వం ప్రకటనలు ఇస్తోంది. ఇప్పటి వరకు సీబీఎస్ఈ సిలబస్ అంటూ ప్రకటనలు ఇచ్చిన ప్రభుత్వం ఐబీ సిలబ స్‌తో విద్యార్థుల దశ మారుస్తామంటూ ప్రకటనలు ఇస్తోంది. అసలు ఇది ఏ సలహాదారుడు ఇచ్చిన సలహానో ప్రభుత్వం బయటపెట్టాలి. ఐబీ సిలబస్ కు పెడుతున్న ఖర్చుపై గతంలోనే జనసేన నిజానిజాలను మీడియా ముఖంగా బయటపెట్టినా ప్రభు త్వం నుంచి స్పందన లేదు. ఆ సిలబస్ వల్ల పెద్దగా ఒరిగేది లేకున్నా ప్రభుత్వం కావా లనే తొందరపెడుతూ సిలబస్ అమలు ది శగా ముందుకు వెళ్తోంది. దీనిలోని అసలు విషయాలు బయటకు రావాలి.

**కేంద్ర మధ్యంతర బడ్జెట్లో మంచి ఆలోచనలు**

కేంద్రం గురువారం తీసుకొచ్చిన మధ్యంతర బడ్జెట్ భావిభారతాన్ని ఆవిష్కు తం చేసింది. మహిళలు, రైతులు, యువతతో పాటు దేశంలోని మౌలిక వసతులపై దృష్టి పెట్టడం మంచి పరిణామం. యువత ఆలోచనలకు స్టార్టప్ లుగా రూ.లక్ష కోట్ల కార్పస్ ఫండ్‌ను 50 సంవత్సరాలు వడ్డీ లేని రుణా లుగాఉపయోగించుకు నేలా తీసుకున్న నిర్ణయం అభినందనీయం. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సైతం యువతను ప్రోత్సహించేలా రూ.10 లక్షల ఆర్థిక అండతో వారిని స్వయంశక్తి సాధకులుగా తీర్చిదిద్దాలనే ఆలోచన చేశారు. కేంద్ర ప్రభుత్వం సైతం యువతకు వెన్నుదన్నుగా నిలిచేలా నిర్ణయం తీసుకోవడం వల్ల యువశక్తికి మరింత బలం చేకూరుతుంది. మధ్య తరగతి వారికి ఇంటి కలను నెరవేర్చేలా కేంద్రం భరోసా ఇవ్వడం ఆహ్వానించదగింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 2 కోట్ల ఇళ్లను నిర్మిస్తామని చెప్పడం మంచి నిర్ణయం. సోలార్ రూఫ్ టాప్ లో భాగంగా 300 యూనిట్ల వరకు ఉచితంగా అందిస్తామని చెప్పడం మధ్యతరగతికి వరంగా చెప్పవచ్చు.

అంత్యోదయ కార్డులకు రేషన్ సరఫరా నిర్ణయం 5 సంవత్సరాలకు పొడిగించడం పేదలకు ఎంతగానో తోడ్పాటునిస్తుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా మహిళలకు సాధికారత వస్తుంది. అలాగే పొదుపు సంఘాల్లోని మహిళలు సొంతంగా తమ కాళ్లపై తాము నిలబడేలా కేంద్రం చేస్తున్న ప్రయత్నం అభినందనీయం. పర్యాటకరంగం మీద కేంద్రం దృష్టి పెట్టింది. అత్యంత తీర ప్రాంతం ఉన్న ఆంధ్రా పర్యటక రంగం మీద దృష్టి పెడితే అత్యధిక నిధులు కేంద్రం నుంచి తీసుకొచ్చే వీలుంటుంది. దీనిద్వారా యువతకు ఉపాధి పెరుగుతుంది. మెట్రో ప్రాజెక్టులను ఇతర నగరాలకు విస్తరిస్తామని బడ్జెట్ లో చెప్పడంతో భవిష్యత్తు ఆశలను చిగురింపచేస్తుంది. విభజన చట్టంలో చెప్పిన విధంగా విశాఖ నగరానికీ, విజయవాడ - గుంటూరు మంగళగిరి - తెనాలికి మెట్రో ఇస్తే ఇవి గ్రోత్ కారిడార్లుగా అభివృద్ధి చెందుతాయి. కేంద్రం తీసుకొచ్చిన మధ్యంతర బడ్జెట్ అన్ని రంగాలకు, వర్గాలకు మేలు చేసేలా ఉండటాన్ని జనసేన పార్టీ స్వాగతి స్తుంది" అన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బొనబోయిన శ్రీనివాస్ యాదవ్, పాలవలస యశస్వి, పార్టీ నేతలు గాదె వెంకటేశ్వరరావు, పోతిన వెంకట మహేష్, నేరేళ్ల సురేష్, అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్, పార్వతి నాయుడు, డాక్టర్ పి.గౌతం రాజ్, అక్కల రామ్మోహనరావు, బేతపూడి విజయ శేఖర్, తాతంశెట్టి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# డాన్ ఆగడాలు అరికట్టేది ఎవరు ?

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపనలు మండలములో జోరుగా వినిపిస్తున్నాయి. అధికారులు అండ దండలతో రెచ్చిపోతున్న రేషన్ మాఫియా డాన్ ఆగడాలకు అంతేలేకుం డా పోతుంది. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకో వాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని ఒకవైపు డిమాండ్ చేస్తున్న పరిస్థితు లు కనబడుతున్నాయి. మండలంలో అక్రమ దందా కు అండగా నిలుస్తూ గుట్టు చప్పుడు కాకుండా ముడుపులు అందుకుంటూ తమ విధులు పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తు న్న అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని వాదన ప్రజలలో బలంగా వినిపిస్తుంది. తూతూ మంత్రంగా తనిఖీలు సరిపెట్టి సహకరిస్తూ ఉండడం వలన యధావిధిగా రేషన్ బియ్యం అక్రమ దందా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. మండలంలో డాన్ రేషన్ అవినీతి అక్రమాలతో తిరువూ రు మునిగి తేలుతుంది. అవినీతి అక్రమ దందాలను ప్రోత్సహించడం కోసం అధికారులు విధులు నిర్వహిస్తున్నారా అన్న ఆరోప ణలతో ప్రజలు విసుకు చెందుతున్నారు. విజిలెన్స్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు డాన్ ఆగడాలపై దృష్టి పెట్టి ఎందుకు అరికట్టలేకపోతున్నా రు అన్న చర్చ జోరుగా సాగుతుంది. అక్రమ దందాపై అధికారులు స్పం దించరా...? అంటూ పత్రికలో కథనాలు వచ్చిన స్పందించని విజిలెన్స్, ఆ శాఖ అధికారులు కట్టడి గాలికేనా...? అంటూ తీవ్ర వ్యతిరేకత ప్రజ ల్లో మొదలైంది. ఈ తతంగం అధికారుల దృష్టికి వెళ్లినా వారు మౌనంగా ఉండడంపై పలు విమర్శలు వస్తుండడం గమనార్హం... అధికారుల అండదండలు పుష్కలంగా ఉండడంతో పేదల బియ్యాన్ని ఎలా సంపా దించాలో ప్రణాళికలు చేసేది సూత్రధారి డాన్, విజిలెన్స్ అధికారులు ఆయా మండలాల్లో దాడులు నిర్వహి స్తున్నప్పటికీ తిరువూరు మండలం లో విజిలెన్స్ అధికారులు దాడులు ఆపాలం టూ కాళ్ళ బేరాలు సాగిస్తు న్నాడంటూ ఆరోపణలు మండలంలో జోరుగా చర్చ జరుగుతుంది. అన్ని మండలాల్లో విజిలెన్స్ దాడులు జరుగుతున్నప్పటికీ వం దల కొద్ది టన్నుల బియ్యం తిరువూరు నుండి తరలింపబడుతున్న ఇక్కడ ఎందుకు విజిలెన్స్ దాడులు జరగడం లేదంటూ విమర్శలు గుప్పిస్తున్నాయి. పలు సందర్భా ల్లో సూర్య మేజర్ న్యూస్ కథనాలు ప్రచురితమైన సందర్భంలో ఈ డాన్ ఆందోళనకు గురయ్యారు. ఈ డాన్ చేసే అక్రమ దందాపై అధికారు లు తలలు పట్టుకుంటున్నారు. వారిపై ఒత్తిడి పెరగడంతో డాన్ కొంతమంది దళారులతో కలిసి ఏమి కాదని మేనేజ్ చేస్తామంటూ నమ్మబలికి కథ నడిపి స్తున్నాడు డాన్. తిరువూరులో అక్రమ రేషన్ దందా డాన్ చేసే పని వలన అధికారులకు తలనొప్పిగా మారింది.

ఇంత జరుగుతున్నప్పటికీ తన దళారులను ఇప్పటికే రంగం లో దింపి దందా ప్రక్రియను సాగిస్తున్నా డు. ఇంత జరుగు తున్న ఆ శాఖకు సంబంధించిన అధికారులు పనితీ రుపై ప్రధానంగా మండలం లో చర్చ జరుగుతుందని సమాచారం. అడ్డ దారిలో రేషన్ దారి మళ్లిం చేందుకు లక్ష్యంగా ఈ డాన్ పావులు కదుపు తున్నారని తెలియవచ్చింది. అధికారులను మౌనం వహించే విధంగా మళ్లీ తన అమ్ముల పొదిలోని అస్త్రాలను బయ టకు తీస్తూ ఎవరిని ఎలా మేనేజ్ చేయాలి డైరెక్షన్ చేస్తూ పని ప్రారంభించినట్లు సమాచారం తెలి యవచ్చింది. ఈ డాన్ ఇప్పటికే ఒకటవ తేదీ నుండి 20వ తారీకు వరకు యధావిధిగా తన వ్యాపారం కొనసాగించడం కోసం పని ప్రారంభించడం విశేషం. ఇప్పటికైనా అధికారులు డాన్ ఆగడాలు అరికడతారా..? లేదా వేచి చూడాలి దీనిపై అధికారులే సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ప్రభు త్వం ఇంత ప్రతిష్టాత్మకంగా పేదలకు అందించే బియ్యము ఎండియు వాహనాల ద్వారా ప్రతి ఇంటికి అందే విధంగా చర్యలు చేపట్టినప్పటికీ యథేచ్ఛగా, బరితెగింపుగా, అక్రమదందా కొనసాగించడం విశేషం.

పేదల కడుపు నింపాల్సిన రేషన్ బియ్యం వారికి దక్కకుండా గద్దలా వాలిన డాన్ వాటిని తన్నుకపోవడం వేదనకు గురి చేస్తుందని ప్ర జాస్వా మ్యవాదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ డాన్ ఆగడాలు అరికట్టి రేషన్ బియ్యం అక్రమ దందాను కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు. **ఈ డాన్ ఆగడాలపై మరిన్ని వివరాలతో మరో సంచికలో మీ కోసం...**

## గుంటూరు జిల్లా ఎస్పీగా తుషార్ డూడి

(మొదటిపేజీ తరువాయి)

కార్యాలయంలోని వీరభద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం పోలీసుల ను గౌరవందనం స్వీకరించి బాధ్యతలు స్వీక రిం చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లా డుతూ జిల్లాలో మహిళల భద్రత, రోడ్డు ప్రమా దాలు నివారణ పై దృష్టి సారిస్తామన్నారు. జిల్లాలోని శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు. ప్రస్తుతం ఎలక్షన్లు వస్తున్నాయి. లా అండ్ ఆర్డర్ విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధ చూ పిస్తూ ముందుకు సాగుతానని నూతన ఎస్పీ తుషార్ డూడి తెలియ జేశారు. 2018 బ్యాచ్ చెందిన ఆయన అనంత పురంలో ఏఎస్పీగా పనిచేస్తూ పదో న్నతి పొంది బది లీపై గుంటూరు వచ్చారు. ఇప్పుడు వరకు ఎస్పీగా పనిచేసిన ఆరిఫ్ ఆఫీజ్‌కు సిబ్బంది ఘనంగా వీడ్కో లు పలికారు. ఆయన్ని ప్రచార పూల రథంపై ఉంచి ఎస్పీ కార్యాలయం నుండి ఎస్పి బంగ్లా వరకు ఊరే గించారు. నూతన ఎస్పీని పలువురు డీఎస్పీలు, సిఐ లు, ఎస్సైలు, సిబ్బంది మ ర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్ఛాలను అందించారు. బాధ్యతలు అనం తరం ఎస్పీ తుషార్ డూడీ జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.

## చిరంజీవితో తోట చంద్రశేఖర్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలతో పాటు పలు అంశాల పై వీరిమధ్య ఆసక్తికర చర్చ జరిగినట్లు తెలుస్తోంది.గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అసెంబ్లీ టికెట్ చంద్రశేఖర్ ఆశిస్తున్నట్లు విస్తృ త ప్రచారం జరుగుతుంది. ఈ నేప థ్యంలో తోట రాజకీయ ప్రయాణం ఎటువైపు సాగుతుందో వేచి చూడాలి.

# అవనిగడ్డ వైసీపీ ఇన్చార్జిగా డాక్టర్ సింహాద్రి



(మొదటిపేజీ తరువాయి)

ప్రముఖ క్యాన్సర్ వైద్యులు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్‌ను ప్రకటించడం పట్ల దివిసీ మలో హర్షాతిరేకాలు వెల్లివిరుస్తున్నాయి. దేశంలోనే పేరెన్నిక గల సర్జికల్ ఆంకాలజీ (ప్రముఖ కేన్సర్ వైద్యుని)గా చంద్రశేఖర్ కు మంచి పేరుంది. దివంగత మంత్రి, దేవుడు మంత్రిగా గుర్తింపు పొందిన సింహాద్రి సత్య నారాయ ణరావు కుమారుడే చంద్రశేఖర్. గత రెండు ఎన్నికల్లో ఆయ నను రాజకీయాల్లోకి తీసుకొచ్చేందుకు ప్రముఖ పార్టీలు ప్రయత్నించిన ప్పటికీ సుముఖత చూపలేదు. హైదరాబాద్‌లో ఉంటున్నప్పటికీ దివిసీమ తో ఆయనకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఈ ప్రాంతానికి చెందిన వారు ఎవరు చికిత్స కోసం వెళ్లినా వారిని ఎంతో ఆప్యాయంగా పలుకరించ డంతో పాటు చికిత్స అందించి బాగు చేయడంలో ఆయనకు ఎంతో పేరుంది. సర్జికల్ ఆంకాలజిస్ట్ 40 సంవత్సరా లు అనుభవం ఉన్న చం ద్రశేఖర్ 1978 నుంచి 1983 మధ్య గుంటూరు మెడి కల్ కాలేజీలో ఎం బీబీఎస్, ఎంఎస్, 1988లో అడయార్ క్యాన్సర్ ఇన్సిస్టి ట్యూట్ నుంచి ఎంసీహెచ్ పూర్తి చేశారు. అసోసియేషన్ ఆఫ్ నేషనల్ సర్జన్స్ ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ), ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ సర్జికల్ ఆంకాలజీ

**(ఐఏఎస్ఓ)లో సభ్యులుగా కొనసాగుతున్నారు.**

సెంటినెల్ నోడ్ బయాప్సీ, క్యాన్సర్ స్క్రీనింగ్(నివారణ), స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాం టేషన్, హెడ్ అండ్ నెక్ ట్యూమర్, క్యాన్సర్ సర్జరీల్లో డాక్టర్ సిం హాద్రి చంద్రశే ఖర్‌కు దేశంలోనే గొప్ప వైద్యునిగా పేరుంది. ప్రస్తుతం ఆ యన హైదరాబాద్లో సౌమ్య మల్టీస్పెషాలిటీ వైద్యశాలను నిర్వహిస్తున్నారు. ఆయన తండ్రి సింహాద్రి సత్యనారాయణరావు 1985 నుంచి 1999 మ ధ్య మూడు పర్యాయాలు వరుసగా అవనిగడ్డ నియోజవర్గం నుంచి గెలు పొంది దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి పనిచేశారు. దేవుడు మం త్రిగా ఆయన పేరొందారు. రాజకీ యాల్లో నీతి, నిజాయితీగా పనిచేసిన మంత్రిగా సింహాద్రి సత్యనారాయణరా వుకి ఎంతో పేరుంది. ఆయన రాజకీయ వారసత్వంగా సింహాద్రి చంద్రశేఖర్ రాజకీయాల్లోకి రావడం పట్ల దివిసీమ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అవనిగడ్డ సీటు ఎవరికనే విషయంలో గత కొద్ది కాలంగా ఎన్నో ఊహాగానాలు వెలువడుతున్న నేపథ్యంలో ఎవరూ ఊహించని విధంగా చంద్రశేఖర్ ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేయడంతో ప్రత్యర్థి పార్టీలకు చెక్ పెట్టినట్టయిందని

**రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.**

**మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా సింహాద్రి రమేష్ బాబు**



అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబుని మచిలీపట్నం పార్లమెంట్ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా ప్రకటించడంతో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు దివి సీమలో సంబరాలు చేసుకుం టున్నారు. గత శాసనసభ ఎన్నికల్లో 20,725 రికార్డు స్థాయి మెజారిటీతో సింహాద్రి రమేష్ బాబు విజయం సాధించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి గ్రామాల్లో తిరుగుతూ ప్రజలతో మమేకవుతూ ఏ సమస్య ఎదురైనా ముందున్నారు. వరదలు, తుఫానులు విపత్తులతో పాటు కరోనా సమయంలో కరోనాని లెక్కచేయకుండా ఆయన ప్రజల మధ్యనే తిరిగి ధైర్యం చెప్పారు.అవనిగడ్డలో కోవిడ్ సెంటర్ ఏర్పాటు చేయించి ఆక్సిజన్ కొరత రాకుండా చూడటమే కాకుండా విజయవాడ, జిల్లాలోని ఇతర ప్రాంతా ల నుంచి కోవిడ్ పేషెంట్లు అవనిగడ్డకు వచ్చి వైద్యసేవలు పొందారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో 22ఎ నిషేధిత భూముల క్రింద ఉన్న 16వేల ఎకరాలకు విముక్తి కలిగించడంలో రమేష్ బాబు ఎంతో కృషి చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కృష్ణాజిల్లాలో ముందుగా పూర్తి చేయడం ద్వారా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. కష్టపడి పనిచేసిన ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకి ప్రమోషన్ ఇచ్చి మచిలీపట్నం పార్లమెంట్ కు పంపించడం పట్ల నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# విలేఖరులకు అండగా ఏపీయూడబ్ల్యూజే...చందు జనార్ధన్

**జర్నలిస్ట్ ల పట్ల ఎమ్మెల్యే చూపుతున్న చొరవకు ధన్యవాదాలు : ఇబ్రహీంపట్నం ప్రెస్‌క్లబ్ పాత్రికేయులు**





**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నంలో ఇటీవల వాహన ప్రమాదం లో గాయపడి కోలుకుంటున్న ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు హఫీజ్ ఖాద్రీ,ఉపాధ్యక్షులు రవీంద్ర లను పరామర్శించారు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్.నిరంతర వార్తా సేకరణలో సామాజిక బాధ్యతతో విధులు నిర్వహిస్తూ అనుకోకుండా ప్రమాదాల భారిన పడినప్పుడు మీడియా మిత్రులు పడుతున్న ఇబ్బందులు దయనీయమన్నారు.పాత్రికేయులకు ఎల్లప్పుడూ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అండగా ఉంటుందన్నారు.గాయాల నుండి కోలుకుంటూ ఇంటికి పరిమితమైన హఫీజ్ ని ఫోన్ ద్వారా పరామర్శించారు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ యు.వెంకట్రావు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ జర్నలిస్ట్ ల ఇబ్బందులను గుర్తెరిగి వారి పట్ల ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వ్యవహరిస్తున్న తీరు అభినందనీయమన్నారు చందు జనార్ధన్.ఈ సంధర్భంగా ఆయన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌తో ఫోన్ ద్వారా సంభాషించారు. ప్రమాదాల భారిన పడి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటున్న మీడియా మిత్రులకు కష్టకాలంలో భరోసానిస్తూ, నేనున్నానంటూ వారికి ఆర్థిక సహాయాన్ని అందించి,పెద్ద మనసుతో వ్యవహరిస్తున్నారంటూ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కు ధన్యవాదాలు తెలిపారు చందు జనార్ధన్. ఎటువంటి ఆపదలోనైనా ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన పాత్రికేయులకు తన శాయశక్తులా సహకారమందిస్తానని,అండగా ఉంటానని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తనకు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.గాయపడిన జర్నలిస్ట్ మిత్రులు హఫీజ్,రవీంద్ర త్వరగా కోలుకుని తమ విధులు యధావిధిగా నిర్వహించాలని ఆకాంక్షించారు.జర్నలిస్టులు సమిష్టిగా ముందుకెళుతూ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.పాత్రికేయుల పట్ల అంకిత భావంతో పాటుపడుతున్న యూనియన్ రాష్ట్ర నాయకులు చందు జనార్ధన్,జిల్లా నాయకులు వెంకట్రావు, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కు ధన్యవాదాలు తెలిపారు ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ జర్నలిస్ట్ మిత్రులు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు చండీనాగ ప్రసాద్, ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు మన్నే నాగేశ్వరరావు,ఏఓ షేక్ భాషా, కోశాధికారి పామర్తి రాంబాబు, జాయింట్ సెక్రటరీలు ఆర్ క్రాంతి కుమార్, షేక్ సిరాజుద్దీన్, సీనియర్ పాత్రికేయులు బి డేవిడ్,చేతన్ మురళి, అడపా శివ, షేక్ ఆరిఫ్, గోపి,షేక్ రహీం,పాత్రికేయ మిత్రులు పజ్జూరి నాగరాజు, వెంకట్, బేతపూడి నరసయ్య, షేక్ సమీర్, జాకిర్,ఆదాం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటింగ్ యంత్రాల పనితీరుపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలి

**గుడివాడ, మేజర్ న్యూస్:** ఓటింగ్ యంత్రాల పనితీరుపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని 2టౌన్ సిఐ దుర్గారావు కోరారు. గుడివాడ పెదఎరుకపాడు, మందపాడులో జరిగిన ఓటింగ్ మిషన్ అవేర్నెస్ క్యాంపులో పాల్గొని, ఓటర్లతో కలిసి ఓటింగ్ విధానాన్ని ఆయన గురువారం పరిశీలించారు. ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా ఓటింగ్ యంత్రాలపై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించి అవగాహన కల్పించేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చెత్త డంపింగ్‌కు స్థలం కేటాయించాలి



**గన్నవరం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ :** గన్నవరం పంచాయతీలో చెత్త డంపింగ్ చేయడానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని సిపిఎం గన్నవరం పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. గురువారం గన్నవరంలో పార్టీ నాయకులు మిరప నాగేశ్వరరావు గుండె మెడ ఉదయభాస్కరరావు, సూరగాని సాంబశివరావు విలేకరులతో మాట్లాడారు. గన్నవరం పంచాయతీలో 25వేల జనాభా ఉన్నారని, రోజుకో 10 నుంచి 15 ట్రాక్టర్ల చెత్త వస్తుందని చెప్పారు. చెత్త పోయడానికి స్థలం లేకపోవడంతో గత నెల రోజులుగా చెత్తను సక్రమంగా సేకరించడం లేదని తెలిపారు. రోడ్ల వెంట చెత్త పోసి తగలబెడుతున్న పరిస్థితి ఉందన్నారు. ఈ క్రమంలో ఒక కాలుష్యం, చెత్త నుంచి దుర్వాసన రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. గొల్లనపల్లి ఏరియాలో ఆర్ఎస్ నెంబర్ 88లో 2.50 ఎకరాలు ప్రభుత్వ భూమిని చెత్త డంపింగ్ కేటాయిస్తూ గతంలో కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారని గుర్తు చేశారు. అయితే అధికారులు స్థలం ఇంతవరకు చూపించలేదన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల సమస్య పెరిగిపోయిందని, చెత్త నుంచి వచ్చే రోగాలతో జనం బాధలు పడుతున్నట్లు వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని, లేకుంటే స్థానికులతో కలిసి ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. చెత్త సేకరణ నిలుపుదలపై పంచాయతీ అధికారులను అడిగితే మేము ఏమీ చేయలేమని చేతులెత్తేసినట్లు తెలిపారు. ఐదు కోట్ల రూపాయల ఆదాయం ఉన్న పంచాయతీలో చెత్త డంపింగ్ స్థలం పెద్ద సమస్యగా మారడం విడ్డూరంగా ఉందన్నారు.

**అద్భుతమైన ప్రదర్శనలతో సూపర్ జోడి రెండో ఎపిసోడ్**

# ఈ ఆదివారం రాత్రి 9 గంటలకు, మీ జీ తెలుగులో!

**విజయవాడ మేజర్ న్యూస్ :** తెలుగు టెలివిజన్ రంగంలో తిరుగులేని ఛానల్గా రాణిస్తున్న జీ తెలుగు ప్రారంభించిన సరికొత్త నాన్ఫిక్షన్ షో సూపర్ జోడీ. సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షోగా ఘనంగా లాంచ్ చేసిన ఈ షో మొదటి మెగా లాంచ్ ఎపిసోడ్ అభిమానులను ఎంతగానో అలరించింది. మరిన్ని అద్భుత ప్రదర్శనలతో రెండో ఎపిసోడ్ తో సూపర్ జోడీ షో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ప్రతి ఆదివారం అదిరిపోయే ఎపిసోడ్లతో అలరించేందుకు సిద్ధమవుతున్న సూపర్ జోడీ రెండో ఎపిసోడ్ ఫిబ్రవరి 04న, ఆదివారం రాత్రి 9 గంటలకు జీ తెలుగులో మాత్రమే! గత ఆదివారం ప్రసారమైన సూపర్ జోడీ మొదటి ఎపిసోడ్ నవ్వులు, భావోద్వేగాలు, అదిరిపోయే ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించింది. ఫిబ్రవరి 4న రాత్రి 9 గంటలకు ప్రసారం కానున్న రెండో ఎపిసోడ్ తో జీ తెలుగు ప్రేక్షకులను మరింత ఉర్రూతలూగించనుంది. మొదటి ఎపిసోడ్ లాగే రెండో ఎపిసోడ్ కూడా ప్రతిభ, అందం, వినోదం సమ్మేళనంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేస్తోంది. ఈ సెలబ్రిటీ డాన్స్ షో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టి బుల్లితెరపై సంచలనంగా మారింది. ఎవరీన్ యాంకర్ ఉదయ భాను వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ షోకి అందాల తారలు మీనా, శ్రీదేవి విజయ్ కుమార్తో పాటు ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారు. వినోదభరితంగా సాగిన మొదటి ఎపిసోడ్లో నలుగురు డైనమిక్ సెలబ్రిటీ జోడీలు మేఘన - మహేష్, శ్రీ సత్య- సంకేత్, మున్నా- హర్షల, కరమ్ డాలీ తమ అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యంలో ముంచెత్తిన ఈ జోడీల ఆకట్టుకునే ప్రదర్శనలు సూపర్ జోడీ షో రానున్న ఎపిసోడ్లకి ప్రతీకగా నిలిచాయి. ఇక, 'ఆపరేషన్ వాలెంటైన్' ప్రమోషన్ లో భాగంగా సూపర్ జోడీ గ్రాండ్ లాంచ్కి మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగా హాజరై మరింత గ్లామర్ జోడించారు. ఈ ఎపిసోడ్ కొనసాగింపుగా ప్రసారం కానున్న రెండో ఎపిసోడ్లో మరో నాలుగు సెలబ్రిటీ జోడీలైన తనూజ- కృష్ణ, పింకీ-శివ, అంజనా- సంతోష్, దిలీప్-యష్మి ఆకట్టుకునే ప్రదర్శనలతో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వనున్నారు. టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ భాగం కానున్న సూపర్ జోడీ రెండో ఎపిసోడ్ని చూసేందుకు మీరూ సిద్ధంకండి!






## శామ్సంగ్ బీకేసీ లైఫ్‌స్టైల్ ఎక్స్‌పీరియన్స్ స్టోర్ ప్రారంభం

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ కంపెనీ అయిన శామ్సంగ్, భారతదేశంలో తన మొదటి ఆన్‌లైన్-టు-ఆఫ్‌లైన్ (వో2వో) లైఫ్‌స్టైల్ స్టోర్‌ను ప్రారంభించింది. ముంబైలో రిటైల్, లీజర్, డైనింగ్‌లకు సంబంధించి ఇటీవలే ప్రారంభించబడిన అల్ట్రా లగ్జరీ కేంద్రం జియో వరల్డ్‌ప్లాజా మాల్‌లో ఈ స్టోర్ ప్రారంభించబడింది. ప్రీమియం వినియోగదారులు, సాంకేతిక ఔత్సాహికుల అవసరాలను తీర్చేలా శా మ్సంగ్ బీకేసీ స్మార్ట్ ఫోన్లు మొదలుకొని టెలివిజన్లు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, ఇతర ఉత్పత్తుల వరకు వాటి తాజా ఏఐ అనుభవాలను అందిస్తుంది. వినియోగదారు ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులకు సంబంధించి ఏఐ ఫర్ ఆల్ నుండి మొబైల్ పరికరాలకు సంబంధించి 'గెలాక్సీ ఏఐ' వరకు అన్నీ ఒకే పైకప్పు క్రింద బీకేసీ లైఫ్‌స్టైల్ ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌లో అందుబాటులో ఉంటాయి.

## ఐదేళ్లలో ఐదు రెట్ల పరిశ్రమ వృద్ధిని నమోదు చేసిన జె.ఎస్.డబ్ల్యు పెయింట్స్

**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రముఖ పర్యావరణ అనుకూల పెయింట్స్ కంపెనీ జె.ఎస్.డబ్ల్యు పెయింట్స్, ఐదేళ్ల క్రితం కార్యకలాపాలు ప్రారంభించినప్పటి నుండి వ్యాపారంలో పరిశ్రమ వృద్ధి కంటే ఐదు రెట్లు అధిక వృద్ధిని నమోదు చేసింది. ఆర్థిక సంవత్సరం 2022లో రూ.1,000 కోట్లు దాటిన తర్వాత, జె.ఎస్.డబ్ల్యు పెయింట్స్ ఇప్పుడు 15 నెలల్లో రూ.2,000కోట్లు రన్-రేట్‌ను తాకింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 9నెలల్లోపే రూ.1,500 కోట్ల మార్కును అధిగమించి, మరింత తక్కువ వ్యవధిలో తన తదుపరి రూ. 1,000 కోట్ల ఆదాయాన్ని సాధించగలమన్న విశ్వాసంతో కంపెనీ ఉంది.

## భారతదేశంలో అందుబాటులోకి 'మేడ్ ఇన్ ఇండియా' గెలాక్సీ ఎస్ 24 సిరీస్



**విజయవాడ మేజర్ న్యూస్ :** శాంసంగ్ ఇటీవల విడుదల చేసిన ప్రతిష్టాత్మకమైన గెలాక్సీ ఎస్ 24 సిరీస్ భారతదేశంలో విక్రయించ బడుతోంది. 'మేడ్ ఇన్ ఇండియా' గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా, గెలాక్సీ ఎస్ 24 ప్లస్, గెలాక్సీ ఎస్ 24 స్మార్ట్‌ఫోన్‌లు లైవ్ ట్రాన్స్‌లేట్, ఇంటర్‌ప్రెటర్, చాట్ అసిస్ట్, నోట్ అసిస్ట్, ట్రాన్‌స్క్రిప్ట్ అసిస్ట్ ఫీచర్‌లతో వస్తాయి. గెలాక్సీ ఎస్ 24 సిరీస్ భారతదేశంలోని శాంసంగ్ నోయిడా ఫ్యాక్టరీలో తయారు చేయబడుతోంది.

## గుంటూరు కెప్టెన్లపై దృష్టి సారించిన రాపిడో



**గుంటూరు మేజర్ న్యూస్ :** భారతదేశానికి చెందిన ప్రముఖ ప్రయాణ యాప్ రాపిడో, దాని కెప్టెన్ల స్థిరత్వం, అసాధారణమైన సహకారానికి నివాళులర్పిస్తూ తమ తొలి రివార్డ్స్, రికగ్నిషన్ వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమం 210 మంది కెప్టెన్‌లను ఒకచోట చేర్చి, రాపిడో అధిరోహణపై వారి మహోన్నత తోడ్పాటును నొక్కి చెప్పింది. అవార్డుల బహుకరణ, ఇంటరాక్టివ్ కార్యకలాపాలతో ప్రారంభించిన కార్యక్రమంలో సవాళ్లను అధిగమించడానికి స్ఫూర్తిదాయకమైన కథనాలను కెప్టెన్లు పంచుకున్నారు. ప్రతిష్టాత్మక అవార్డులతో పాటు, మైక్రోవేవ్‌లు, స్మార్ట్‌వాచ్‌లు, పవర్ బ్యాంక్‌లు, వైర్‌లెస్ ఇయర్‌ఫోన్‌లు వంటి ఆచరణాత్మక బహుమతులు వారికి అందించబడ్డాయి.

## గుడివాడ నూతన మున్సిపల్ కమిషనర్ గా డిప్యూటి కలెక్టర్ బాల సుబ్రహ్మణ్యం నియామకం

**గుడివాడ, మేజర్ న్యూస్ :** గుడివాడ నూతన మున్సిపల్ కమిషనర్ గా డిప్యూటి కలెక్టర్ బాల సుబ్రహ్మణ్యం నియామకం జరిగినట్టు తెలిసింది. ఇటివల నూతన మున్సిపల్ కమిషనర్ గా ఇటివల నియమితులైన శ్రీకాంత్ రెడ్డి స్థానంలో ఈయనను నియమిస్తూ గురువారం జీఓ విడుదలైంది. గుడివాడ కమిషనర్ అవనిగడ్డ శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ గా విధులు నిర్వహించ వలసి ఉండటంతో ఈ మార్పు చేసినట్టు వినిఖిడి.



కలెక్టర్ డిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిసిన

## విజయవాడ నూతన ఆర్‌డీవో భవానీ శంకర్

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ :** విజయవాడ ఆర్‌డీవోగా బీహెచ్ భవానీ శంకర్ గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావును, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు, జేసీ సంపత్ కుమార్ భవానీ శంకర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆర్‌డీవో భవానీ శంకర్ మాట్లాడుతూ చాలా కీలకమైన విజయవాడ డివిజన్ అభివృద్ధికి కృషి చేసి.. తద్వారా ఎన్‌టీఆర్ జిల్లాను ముందు వరుసలో నిలిపే దిశగా పనిచేయనున్నట్లు పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందించి.. వాటి లక్ష్యాలు నెరవేరేలా కృషి చేయనున్నట్లు భవానీ శంకర్ పేర్కొన్నారు.

## ఘనంగా గద్దె అనురాధ పుట్టిన రోజు వేడుకలు



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు గద్దె రామ్మోహనరావు సతీమణి గద్దె అనురాధ పుట్టిన రోజు సందర్భంగా శ్రీ వెంకట సాయి శ్రీ వృద్ధా శ్రమ సేవా సంఘంలో అన్నదానం, పండ్లు, వృద్ధులకు కావాల్సిన (మెడిసన్) మందులు పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమం నిర్వాహకులైన ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి మైలమూరి పీరుబాబు మాట్లాడుతూ గద్దె అనురాధ పుట్టిన సందర్భంగా



సేవా కార్యక్రమాలు నిర్వహించటం తమకెంతో ఆనందాన్ని కలిగిస్తుంది. వృద్ధులంతా గద్దె అనురాధని ఆశీర్వదించాలని, ఆమె ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో జీవించాలని ఈ సంద్భంగా పీరుబాబు కోరారు. ఈ కార్యక్రమంలో వీరాస్వామి, షేక్ కాజావలి, శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాట్ ఒలింపియాడ్ లెవెల్ -2 పరీక్షల్లో ప్రతిభ చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు





**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన క్యాట్ ఒలింపియాడ్ లెవెల్ -2 పరీక్షల్లో శ్రీ చైతన్య మొగల్రాజపురం విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. నలుగురు విద్యార్థులు గగన సందీప్, నవీన, అమృత, విక్రాంత భాస్కర్ క్యాష్ ప్రైజ్, 14 మంది గోల్డ్ మెడల్స్, 27 మంది మెరిట్ సర్టిఫికెట్లు సాధించి శ్రీ చైతన్య కీర్తి పతాకను ఎగురవేశారని ప్రిన్సిపల్ షబానా తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎగ్జిక్యూటివ్ జి. యమ్. మురళీకృష్ణ విజేతలను అభినందించి సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో ఆర్. ఐ. రామారావు, ప్రిన్సిపల్ షబానా, అకడమిక్ కో -ఆర్డినేటర్ చక్రధర్, డీన్ బేగ్, సి-ఇంచార్జ్ ఫణి ధర్, ఒలింపియాడ్ ఇంచార్జ్ శ్రీనివాస్, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# రెడ్డిపాలెంలో బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారెంటీ



### రాముకు ఘన స్వాగతం పలికిన టీడీపీ, జనసేన పార్టీల శ్రేణులు, ప్రజానీకం

**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడ్లవల్లేరు మండలంలోని రెడ్డిపాలెంలో బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ గురువారం నిర్వహించింది. తెలుగుదేశం పార్టీ గుడివాడ ఇన్చార్జి వెనిగండ్ల రాముకు ఆపార్టీతో పాటు, జనసేన పార్టీ శ్రేణులు, ప్రజానీకం ఘన స్వాగతం పలికారు. రాముతో పాటు, నాయకులు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టీడీపీ - జనసేన మినీ మేనిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించి వచ్చేఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. మండలంలోని రెడ్డి పాలెం, నక్కవారిపాలెం, గాదేపూడి ఉలవపూడి గ్రామాల్లో ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ శాయన పుష్పవతి, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య, తూము పద్మజ, జనసేన పార్టీఅధ్యక్షుడు తోట చిన్నారి, టిడిపి నాయకులు జంగం మోహన్ రావు, వడ్లమన్నాడు టిడిపి అధ్యక్షుడు పెన్నేరు రమేష్ బాబు, టిడిపి నాయకులు బెల్లంకొండ ఏడుకొండలు, కమ్మగంటి భాస్కరరావు, కమ్మగంటి కిషోర్, పామర్తి సాయిబాబా, పామర్తి సూరిబాబు, కాగిత సర్వేశ్వరరావు, మోదుగమూడి వీర మల్లికార్జునలొక్క పోతు రాజు, బెల్లంకొండ రాము, బెల్లంకొండ అజిత్, కాగిత నాగేశ్వరరావు, పామర్తి శ్రీనివాసరావు, పామర్తి లక్ష్మణ్, యార్లగడ్డ రామలింగయ్య, యార్లగడ్డ చందు, మోదుగుమూడి మల్లికార్జున రావు, మొదుగుమూరి హరికృష్ణ, కొనతం పెద్దిరాజులు, పామర్తి సత్తిబాబు, మెండు పేతురు, మహమ్మద్ నజీరుల్లా, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, శేషవేణి, అడపా బాబి, గరికపాటి బాలాజీ, గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## కంచికచర్ల ఎంపీడీవోగా ఎన్.వెంకటేశ్వరరావు



**కంచికచర్ల ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ :** మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎన్. వెంకటేశ్వర రావు గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు పల్నాడు జిల్లా నరసరావుపేట ఎంపీడీవోగా పని చేస్తూ ప్రస్తుత ఎన్నికల బదిలీల్లో భాగంగా వెంకటేశ్వర రావు కంచికచర్ల వచ్చారు. ఇక్కడ ఎంపీడీవో బాధ్యతలు నిర్వర్తించిన కె. శిల్ప తెనాలి ఎంపీడీవో గా బదిలీ అయ్యారు.

## సిద్ధం బహిరంగ పోస్టర్ విడుదల



**నందిగామ, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:** "సిద్ధం" బహిరంగ సభ పోస్టర్‌ను నందిగామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు విడుదల చేశారు. ఫిబ్రవరి 3న ఏలూరులో జరగనున్న జగనన్న "సిద్ధం" సభలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. రాజకీయ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో 'సిద్ధం' బహిరంగ సభ జరుగుతుందని, 3 న మధ్యాహ్నం 2 గంటలకు సీఎం జగన్ సభా ప్రాంగణానికి చేరుకుని పార్టీ కేడర్‌కు దిశా నిర్దేశం చేస్తారని వివరించారు. నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ నేతృత్వంలో నియోజకవర్గంలోని 4 మండలాల్లోని ప్రతి గ్రామం.. 2 పట్టణాల్లోని ప్రతి వార్డుల నుండి పెద్ద ఎత్తున 10 వేల మంది సిద్ధం సభకు తరలి వెళ్తున్నట్లు తెలిపారు.రానున్న సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా.. పార్టీ శ్రేణులను "సిద్ధం" చేయటానికి.. ప్రతిపక్షాల కుయుక్తులను ప్రజలకు వివరించి గెలుపే లక్ష్యంగా కార్యాచరణకు సిద్ధం సభ నిర్వహిస్తున్నట్లు పార్టీ నేతలు అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన అధికారులు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గురువారం కలెక్టరేట్లోని చాంబర్‌లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుని మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ సిహెచ్.వి.వి.ఎస్.బాపిరాజు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ తోట సతీష్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## మున్సిపల్ చైర్మన్ మండవ వరలక్ష్మికి నివాళులు



**నందిగామ, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్:** పట్టణ శివారు లక్ష్మీపురంలో మున్సిపల్ చైర్మన్ మండవ వరలక్ష్మి సంస్మరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భారీ ఎత్తున 10,000 మందికి అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, టిడిపి పార్లమెంట్ ఇన్చార్జి కేసినేని చిన్ని, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి తంబళ్లపల్లి రమాదేవి తదితర పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మండవ పిచ్చయ్య, మండల భవాని శంకర్, మండవ వెంకట నరసయ్య, మండవ శ్రీను, పారుపల్లి మురళి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, నందిగామ పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం రాజకీయాల్లోకి గుర్రం నాని..?



**గన్నవరం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి ప్రముఖ రియాల్టర్, బిల్డర్ గుర్రం నాని రంగంలోకి వస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లుగా సమాచారం. కాంగ్రెస్ కుటుంబానికి చెందిన యువకుడు నాని. రాష్ట్రంలో పిసిసి పగ్గాలను వైయస్ షర్మిల చేపట్టిన తర్వాత యువకు లకు అధిక ప్రాధాన్యత ఇస్తు న్నారు. కాంగ్రెస్ కుటుంబానికి చెందిన వారికి పార్టీలోకి రావాలని ఆహ్వానం పలుకుతున్నారు. అందులో భాగంగానే గన్నవరం నియోజకవర్గంలోని అల్లాపురం గ్రామానికి చెందిన నానికి పిలుపు వచ్చినట్లుగా తెలుస్తోంది. ఆయన రంగంలోకి దిగుతారా? లేదా అన్నది కొద్ది రోజుల్లో తెలుస్తుంది. ఈసారి ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్నికల బరిలో ఉంటారు. యువకులకు ప్రాధాన్యత ఇస్తే.. బాగుంటుందని కాంగ్రెస్ అభిమానులు భావిస్తున్నారు. వైసిపి టిడిపి నుంచి ఒకే సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు రంగంలో ఉంటారు. అదే సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని రంగంలోకి దింపాలని కాంగ్రెస్ భావిస్తున్నట్లు చెబుతున్నారు. గుర్రం నాని అదే సామాజిక వర్గానికి చెందిన యువకుడు కావడం గమనార్హం.

# చిరంజీవితో తోట చంద్రశేఖర్ భేటీ - పలు రాజకీయ అంశాలపై చర్చ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : కేంద్ర మాజీ మంత్రి కొణిదెల చిరంజీవి తో ఏపి బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ భేటీ అయ్యారు. చిరంజీవికి పద్మ విభూషణ్ పదివి లభించటం పట్ల ఆయనకు తోట శుభాకాంక్షలు తెలిపారు. సినీ వినీలా కాశంలో స్వయం కృషి తో అంచె లంచెలుగా ఎదగడం తో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు చిరంజీవి తెలుగు ప్రజలకు చేరువయ్యారని తోట కొనియాడారు. తోట జనసేనలో చేరుతారన్న విస్తృత ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో వీరిరువురి కలయిక ప్రాధాన్యతను సంతరించుకుంది. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్నరాజకీయ పరిణామాలతో పాటు పలు అంశాల పై వీరిమధ్య ఆసక్తికర చర్చ జరిగినట్లు తెలుస్తోంది .గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అసెంబ్లీ టికెట్ చంద్రశేఖర్ ఆశిస్తున్నట్లు విస్తృత ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో తోట రాజకీయ ప్రయాణం ఎటువైపు సాగుతుందో వేచి చూడాలి.

# మిరాకిల్స్ వరల్డ్ రికార్డ్స్ జ్యూరీ మెంబర్ గా రత్నాకర్



తెనాలి, మేజర్ న్యూస్: మిరాకిల్స్ వరల్డ్ రికార్డ్స్ జ్యూరీ మెంబర్గా పట్టణానికి చెందిన వరల్డ్ రికార్డ్ హోల్డర్, దర్శకుడు కనపర్తి రత్నాకర్ నియమితులయ్యారు. గతంలో మాన్ ఆఫ్ ది మిరాకిల్,ఆంధ్రావాల బిరుదులు సొంత చేసుకున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా 10 ప్రపంచ స్థాయి రికార్డులు దక్కాయి. పత్రిక, సాంస్కృతిక, కళారంగాల్లో చేస్తున్న సేవలు, కృషి,ప్రతిభను గుర్తించిన మిరాకిల్ వరల్డ్ రికార్డ్స్ వారు జ్యూరీ మెంబెర్ గా రత్నాకర్ ను నియమించి, నియామక పత్రాన్ని గురువారం రికార్డ్స్ సంస్థ జాతీయ కో ఆర్డనేటర్ డాక్టర్ తిమ్మిరి రవీంద్ర అందించారు. ఈ అరుదైన గౌరవం రత్నాకర్ కు దక్కింది. ఈ సందర్భంగా రత్నాకర్ ను సహజ కవి అయినాల మల్లేశ్వరరావు, ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి,డాక్టర్ కనపర్తి అబ్రహాం లింకన్, దేవిసెట్టి కృష్ణారావు, పట్టణ రంగస్థల కళా కారుల సంఘం కార్యదర్శి గరికపాటి సుబ్బారావు,బొల్లిముంత కృష్ణ పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.

# పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్న సీఎం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి చిరుద్యోగులు కార్మికుల పక్షపాతి అని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అన్నారు. గురువారం నగర పాలక సంస్థ వెహికల్ షెడ్ నందు నగర పాలక సంస్థ లో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లకు మరియు క్లీనర్లకు నగర పాలక సంస్థ అందిస్తున్న యూనిఫాంను మేయర్ చేతుల మీదుగా అందజేశారు. సదరు కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి వర్యులు పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి ఎంతగానో కృషి చేస్తున్నారని, వారి అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని తెలియచేశారు. గౌరవ సి.యం గారి బాటలోనే గుంటూరు నగర పాలక సంస్థ లో విధులు నిర్వహిస్తున్న చిరుద్యోగులైన అవుట్ సోర్సింగ్ కార్మికులు ఉద్యోగుల సంక్షేమం కోసం ఇన్సూరెన్స్ కంపెనీలకు వారు చెల్లించాల్సిన ప్రీమియం రుసుమును నగర పాలక సంస్థ చెల్లిస్తుందన్నారు. అంతేకాక వారికి యూనిఫాం మరియు దుస్తులు అందజేస్తున్నామని తెలియచేశారు. ముఖ్యంగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు మరియు కార్మికుల సంక్షేమం కోసం ఎ.పి.సి.ఓ.యస్ అనే సంస్థను ఏర్పాటు చేసి, రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా ప్రతి నేల ఒకటవ తారీఖునే వేతనాలు అందేలా చర్యలు తీసుకున్నారని తెలియచేశారు. నగర పాలక సంస్థ లోని ఉద్యోగులు కార్మికులు కరోనా వంటి ప్యాండమిక్ సమయంలో చేసిన సేవలు మరువలేనివని, ఆ సమయంలో వారు సేవా దృక్పథంతో పనిచేశారని తెలియచేశారు. సదరు కార్యక్రమంలో కార్పొరేటర్లు కాంద్రకుంట గురవయ్య, సాదు ఉమామహేశ్వరి రాజేష్, గేదెల నాగరంగమణి రమేష్, ఈ.ఈ కొండా రెడ్డి, నగర పాలక సంస్థ డి.ఈ.ఈ లు ఎ.ఈ లు, డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు.

# జనసేన వీర మహిళా విభాగం సమీక్ష సమావేశం



గుంటూరు, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో వీర మహిళా విభాగం నాయకులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మన అంశాలు చర్చించారు.. భవిష్యత్తులో గుంటూరు నగరంలో చేపట్టబోయే కార్యక్రమాల గురించి వీర మహిళా విభాగం నాయకులతో బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గాదె వెంకటేశ్వరరావు, నేరెళ్ల సురేష్ తదితరులు చర్చించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు , నగర అధ్యక్షులు శ్రీ నేరెళ్ల సురేష్ , కృష్ణా పెన్నా మహిళా వింగ్ రీజినల్ కోఆర్డినేటర్ బి పార్వతి నాయుడు,, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి కె రజిని , రాష్ట్ర నాయకులు పాకనాటి రమాదేవి , జిల్లా ఉపాధ్యక్షురాలు బిట్రగుంట మల్లికా , సీనియర్ మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ హుస్సేన్



పొన్నూరు మేజర్ న్యూస్ : వాతావరణం మారుతున్నప్పుడు సీజనల్ గా వచ్చే డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని పొన్నూరు అర్బన్ హెల్త్ సెంటర్ డా. హుస్సేన్ అన్నారు. వైద్యశాలలో గురువారంమీడియాతో మాట్లా డుతూ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఎవరికైనా జ్వరం వస్తే వైద్య సిబ్బంది ఆశ, ఏఎన్ఎం లను సంప్రదిస్తేవైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారన్నారు. ఫ్రైడే డ్రై డే ద్వారా ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తున్నామన్నారు.

# నిధుల సాధనలో వైసీపీ ప్రభుత్వం విఫలం - మన్నవ మోహనకృష్ణ విమర్శ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 2024లో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టానికి 10 ఏళ్ల కాలపరిమితి ముగుస్తున్నా రాష్ట్రానికి నిధుల సాధనలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 5 ఏళ్లలో వైసీపీ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రం అన్ని రంగాల్లో తీవ్రంగా నష్టపోయిందని, 25 మంది ఎంపీలు ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని ఉత్తరకుమార ప్రగల్భాలు పలికిన జగన్‌రెడ్డి... 31 మంది ఎంపీలను పెట్టుకుని రాష్ట్రానికి ఏం సాధించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రత్యేకహోదా, విభజన హామీలు, దుగరాజపట్నం పోర్టు, పోలవరం ప్రాజెక్టుకు తగిన నిధులు, నిర్వాసితులకు నష్టపరిహారంగా పునరావాసం కల్పన వంటి అంశాలపై కేంద్ర బడ్జెట్ నుంచి నిధులు సాధనలో జగన్ ఎంపీలు పూర్తిగా విఫలం చెందారని అన్నారు. విశాఖపట్నం కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటుకు కేంద్రం 53 ఎకరాల భూమిని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినా... జగన్ ప్రభుత్వం ఇప్పటికి ఆ భూమిని అప్పగించకపోవడం ముమ్మాటికి మీ నిర్లక్ష్యం కాదా? అని ప్రశ్నించారు. భూమి ఇస్తే పనులు మొదలు పెడతామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటన చూసి వైసీపీ నాయకులు సిగ్గుపడాలన్నారు. విభజన చట్టంలో కేటాయించిన 11 జాతీయ విద్యా సంస్థలను తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొస్తే వాటికి నిధులు కూడా తేలేకపోవడం జగన్ రెడ్డి వైఫల్యం కాదా? అని నిలదీశారు. కేంద్ర ప్రాయోజిత పథకాలకు రాష్ట్ర వాటా నిధులు కూడా ఇవ్వలేక వేల కోట్ల కేంద్ర నిధులను నిరుపయోగం చేయడం తప్ప జగన్ రెడ్డి చేసింది శూన్యమని మన్నవ ధ్వజమెత్తారు. ఏపీకి ప్రత్యేకహోదా సాధనకు కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ బడ్జెట్ సమావేశాలు చక్కటి అవకాశమని... వైసీపీ నాయకులకు రాష్ట్రం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా... రాష్ట్రానికి ప్రత్యేకహోదా, విభజన హామీల సాధనకే కేంద్రంపై పోరాటం చేయాలని మన్నవ మోహనకృష్ణ వైసీపీ ప్రభుత్వానికి సూచించారు.

# నిజం తెలుసుకోకుండా బురద జల్లితే ఊరుకోం



పొన్నూరు మేజర్ న్యూస్ : మేం ఒకరికి అన్యాయం చేసి కేబుల్ తీసుకున్నామని మాపై బురద జల్లడం సరైన పద్ధతి కాదని నిజం తెలుసుకొని మాట్లాడాలని మైనార్టీ కార్పొరేషన్ సభ్యుడు షేక్ సైదుల్లా. దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మా కుటుంబం పై అవాకులు చవాకులు పేలటాన్ని ఆయన తప్పు పట్టారు. కేబుల్ వ్యవహారం జరిగినప్పుడు ప్రభుత్వం నీది, శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్ర, మరీ నువ్వు గాజులు తొడుక్కున్నావా నరేంద్ర.. అని ఆయన ప్రశ్నించారు వ్యక్తిగత దూషణలు సరైన పద్ధతి కాద అని హెచ్చరించారు, హుందాగా రాజకీయ విమర్శలు చేయడం నేర్చుకోండి ధూళిపాళ్ల నరేంద్ర అతని చంచాలు.ఇంకోసారి వ్యక్తిగతంగా వెళ్తే మేము కూడా వ్యక్తిగతంగా వెళ్తాం ఖబడ్దార్ నరేంద్ర.నువ్వు నీ డాబర్ మ్యాన్ కుక్క మీరు చెప్పే ఆ షాపు యజమానికి 5 సార్లు నోటీసులు ఇచ్చినప్పుడు ఏంపీకుతున్నారు? ఇంట్లో గాజులు తొడుక్కొని కూర్చొని ఉన్నారా?? మీకు లెగిస్తే కోర్టు కి వెళ్లడం అలవాటే కద మరి ఈ విషయం లో ఎందుకు వెళ్లలేకపోయారు ? అంటే అతను నిజంగానే ఖబ్జా చేశాడు అని మీకు కూడా తెలుసు నని ఆయన పేర్కొన్నారు. ఓపెన్ ఛాలెంజ్ నరేంద్ర నీకు నీ కుక్క కి మేము అన్యాయంగా ఆ షాపు కూల్చాం అని మీరు నిరూపిస్తే ఒక్క నెల లోపల నా సొంత ఖర్చులతో షాపు ని నిర్మించి ఇస్తానని ఆయన హామీలు ఇచ్చారు. ఇకనైనా తప్పుడు

# పొన్నూరు అర్బన్ సీఐ గా బాధ్యతలుస్వీకరించిన భాస్కర్



పొన్నూరు మేజర్ న్యూస్ : అర్బన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పొన్నూరు భాస్కర్ గురువారం బాధ్యతలు స్వీకరి ంచారు. ఈ సందర్భంగా కార్యాలయం లో మీడియాతో మాట్లాడుతూ అర్బన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక చర్యలు జరగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది సమన్వయంతో కట్టడి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలు పోలీసు లకు సహకరించాలని ఆయన కోరారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా తన బాధ్యతలు సక్రమంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

## గ్రంథాలయాధికారికి ఆత్మీయ సత్కారం



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని శాఖాగ్రంథాలయాన్నీ అభివృద్ధి చేసినందుకు 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గుంటూరు జిల్లా జిల్లా కలెక్టర్ యం.వేణుగోపాల్ రెడ్డి జాయింట్ కలెక్టర్ రాజకుమారి ఇరువురి చేతుల మీదగా ఉత్తమ గ్రంథాలయాధికారిగా ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా గ్రంథాలయ అధికారి వేముల విజయ్ కుమార్ ను పెదకాకాని గ్రామస్తులు దుశాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లింగంగుంట కిశోర్ పాటిబండ్ల మంత్రయ్య, లింగంగుంట రవి ,బండ్లమూడి ప్రవీణ్ కుమార్,మద్దాల ఎలియ, బంగారు అశోక్, సంకురి పండు సంగుల జయప్రకాష్ , కారుమ%శీ%చు ఎసొబు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నియంత్రణ నూతన సిపిఎంగా శాంసన్ నియామకం



గుంటూరు, మేజర్ న్యూస్ : జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం లో నూతన సి పీ ఎం బాధ్యతలు స్వీకరణ గుంటూరు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం లో నూతనంగా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ శాంసన్ వీధులలో చేరారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీ బీ ఆఫీసర్ డాక్టర్ డి. శ్రీనివాసులు కు రిపోర్ట్ చేసి క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ గా గుంటూరు మరియు %చీ=% జిల్లాలకు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణకు తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం అధికారులు జ్యోతుల వీరాస్వామి, శ్రీనివాస్, శ్రీవిద్య, మరియు షేర్ ఇండియా ప్రాజెక్ట్ ఆఫీసర్ రత్న కుమార్ మరియు సాతి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రస్తుతం డీపీఎం గా గుంటూరు జిల్లాలో విధులు నిర్వర్తించే లంకపల్లి మధుసూదన రావు కృష్ణా జిల్లా కు బదలీ పై వెళ్లారు.

## పొన్నూరు ఎంపీడీవోగా పి.రత్న జ్యోతి నియామకం



పొన్నూరు న్యూస్ : పొన్నూరు మండల ఎంపీడీవోగా పి. రత్న జ్యోతి గురువారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం నుంచి బదిలీపై వచ్చినట్లు ఆమె మీడియాకు తెలిపారు. పొన్నూరు మండల స్థాయిలో గ్రామీణ అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తామని తెలిపారు .కార్యాలయ సిబ్బంది సాదరంగా ఆహ్వానించి అభినందనలు తెలిపారు.

# మైనార్టీ జీవితాలను నాశనం చేసిన చరిత్ర సైపుల్లా కుటుంబానిది

పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణంలో పేద మైనార్టీ కుటుంబాలను నాశనం చేసిన చరిత్ర సైపుల్లా కుటుంబానిదేనని ఆ విషయం పొన్నూరు ప్రజలందరికీ తెలుసు అని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. పొన్నూరు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొన్నూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూపొన్నూరు పట్టణంలో అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చి వాళ్ళ ఆస్తులను అష్టగతం చేసుకున్న చరిత్ర నీ కుటుంబానిది... ఆస్తులను సమకూర్చుకునే క్రమంలో నీ కుటుంబం దౌర్జన్యానికి బలి అయిన అయిన సంగతి అందరికీ తెలుసు అన్నారు. మిల్లుల్లో వాటాల విషయంలో గొడవలు పడ్డ విషయం ప్రజలు గమనిస్తూనే ఉన్నారని వారు పేర్కొన్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా 151 భవనాలను అనుమతులు లేకుండా అడ్డుగోలుగా ధ్వంసం చేయించిన అరాచకంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యతో పాటు నీదే కదా ప్రధాన భాగస్వామ్యం. భవన శిథిలాలు అమ్ముకొని సొమ్ము చేసుకున్నది...ఆర్యవైశ్య, ముస్లిం మైనార్టీల శిథిలాలను సొమ్ము చేసుకుంది



నువ్వు కాదా. శిధిలాల కింద వచ్చిన మట్టిని లేఔట్ తో నీ జేబులు నింపుకోలేదా అందులో నీ వాటా ఎంత నీ ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య వాటా ఎంతో అందరికీ తెలుసు అన్నారు.నీ కారు ఇంటిలోకి బయటకు వెళ్ళటానికి నీ రోడ్డు ఇరుక్కుగా ఉందని ఎదురింటి స్థలం కబ్జా చేసింది నువ్వు కాదా సైపుల్లా! అభివృద్ధి అంటే నిర్మించడం కానీ కూల్చడం కాదని గుర్తుపెట్టుకో నీ అక్రమాలు చాంతాడంత ఉందన్నారు. ఎన్నో అక్రమాలకు పాల్పడి ఇప్పుడు ఏదో ప్రజలకు సేవ చేసినట్లు మాట్లాడటం సరైనది కాదని వారు పేర్కొన్నారు. పొన్నూరు మండల దళిత నాయకుడు సొపాటి వెంకట్రావు మాట్లాడుతూ... పొన్నూరు మండలం పచ్చలతాడిపర్రు గ్రామానికి చెందిన వైసీపీ చోటా నాయకుడు పెరికల కృష్ణమోహన్ ఫేక్ బతుకు బాగోతం గురించి బహిర్గతం చేస్తామన్నారు.ఫేక్ సర్టిఫికెట్ల దందాతో ఎంతమంది యువకుల జీవితాలు నాశనం చేసావో ప్రజలకు బాగానే తెలుసు అన్నారు.రేషన్ మాఫియాలో దళితు డైన బర్నబాసు హత్యలో నీ ఎమ్మె ల్యే కిలారి వెంకట రోశయ్య ప్రోత్స లంతోనే జరిగిందని బర్నాబాసు కుటుంబ సభ్యులే పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారని గుర్తు చేశారు. మండల మహిళా అధ్యక్షురాలు బుడ్డా వెంకట శివమ్మ మాట్లాడుతూ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ వ్యక్తిగతం గురించి గానీ రాజకీయం గురించి గానీ మాట్లాడే కనీస నైతిక విలువ అర్హత మీ వైసీపీ పార్టీ కానీ మీ నాయకులు కానీ లేదని, అభివృద్ధి పేరుతో దోచుకుంది మీ వైసీపీ ప్రభుత్వం. సంక్షే మము అభివృద్ధి రెండు సమపాలలో ముందుకు తీసుకెళ్లిన ఘనత మా నాయకుడు మా అన్న నరేంద్ర అన్నకి చెందుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

# లిటీడీపీ కి సామాన్యులే స్టార్ట్ క్యాంపెనర్లు : తెదేపా నేత నజీర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం 15వ డివిజన్ ఐపిడి కాలనీ ప్రాంతంలో ఇంటిఇంటికి తిరుగుతూ తెలుగుదేశం జనసేన పార్టీ వచ్చాక ఇచ్చే సంక్షేమ పథకాలును ప్రజలకు తెలియచేసిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ గారు ఈ కార్యక్రమంలో టీడీపీ %ు%జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న జగన్ రెడ్డి ప్రజల్లో తనకున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి అబద్దలతో ప్రజలను మభ్యపెట్టాలని పబ్లిసిటీ పిచ్చి తో ఈరోజు సోషల్ మీడియా వేదికగా కొంతమందికి డబ్బులు చిల్లరగా వేసి paytm కూలీల చేత డబ్బా కొట్టించుకుంటున్నాడని కానీ ప్రజలు రాష్ట్రం నుండి జగన్ రెడ్డిని పంపించడానికి సిద్ధంగా ఉండి వారే స్వయంగా తెలుగుదేశం పార్టీకి జనసేన పార్టీకి క్యాంపెట్కనర్లుగా రాష్ట్ర భవిష్యత్తు కోసం పనిచేస్తున్నారని సైకో ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు సురే శ్రీనివాసరావు, పుట్టగంటి వెంకటేశ్వ రావు, పాటిబండ్ల శ్రీనివాస్ రావు, ఈర్ల గురువయ్య, వజ్జా లక్ష్మి, చండ్ల గుండ్ల కోటేశ్వరరావు,మల్లెంపుడి కోటేశ్వరరావు,కొమ్మినేని కోటేశ్వరరావు, మీరావలి,పొందురి నాగేశ్వరావు, దొడ్డి నాగరాజ్, కార్పొరేటర్లు ముప్పవరవు భారతి, పోతురాజు సమత,మరియు రహమునిస, వాణి

జనసేన నాయకులు :- రాటంశెట్టి జగన్ మోహన్ రావు, అల్లం పూర్ణ చంద్రరావు, గణప శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# ఎస్పి ఆరిఫ్ ఆఫీజ్ కు సత్కారం

గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా ఎస్పీగా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న ఆరిఫ్ హాఫీజ్ కు గురువారం సాయంత్రం ఘన సత్కారం జరిగింది. గుంటూరు పోలీస్ పేరెడ్ గ్రౌండ్ లో అధికారులు, సిబ్బంది ఆయన్ని ఘనంగా సత్కరించారు. తొలుత ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో అడ్మిన్ ఏ ఎస్ పి సుప్రజ, ఏ ఆర్ ఎస్పీ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పక్కాగా జరపాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : నవరత్నాలు – పేదలందరికీ ఇల్లు పథకం క్రింద లబ్దిదారులకు అందించిన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పకడ్బంధీగా జరిగేటట్లు చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె ఎస్ జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కే. ఎస్.జవహర్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె ఎస్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ నుండి మొదలైన ఇళ్ల పథకం ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ అన్ని జిల్లాల లో పక్కగా చేపట్టాలన్నారు. పేదలందరికీ ఇళ్ల పథకం ద్వారా ఇంటి పొందిన ప్రతి లబ్దిదారుని ప్లాట్ కు నెంబర్ వేయాలని, ప్రతి ప్లాట్ కు హద్దు లు వ్రాయాలని సూచించారు. 3వ విడత భూము ల రీ సర్వే చేపట్టిన ప్రాంతాలలో హద్దురాళ్ళ ఏర్పాటు చేపట్టాలన్నారు. రీసర్వే లో ఫైనల్ ఆర్ ఓ ఆర్ పూర్తి చేయాలన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారం అందించాలన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలలో ప్రజలకు అవసరమైన చికిత్సలు అందించాలని, తదుపరి చికిత్సలు అవసరమైన రోగులను రిఫరల్ ఆసుపత్రులకు పంపించి నాణ్యమైన చికిత్స అందించాలన్నారు. కంటి వెలుగు పథకం క్రింద కళ్ళజోళ్లు అందించాలని, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేయించాలన్నారు. స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి ఆరోగ్య శ్రీ కార్డులను పంపిణీ చేయాలన్నారు. ఏబి పియంజెఏవై కార్డుల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎన్ఏంలు, ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్ళి ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ చేసుకొనని వారి మొబైల్ లో ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్లోడ్ చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ కార్యాల యం వీసీ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి, డిఆర్ఓ కే. చంద్రశేఖర రావు, పీడీ డ్వామా వెంకట శివరామి రెడ్డి, ఎస్.ఈ ఆర్ డబ్ల్యూ ఎస్ సురేష్, సిపిఓ శేషశ్రీ , డియం అండ్ హెచ్ ఓ డా.విజయలక్ష్మీ , డిఐపియం రత్నమన్మోహన్, డిఈఓ శైలజ, సమగ్ర శిక్ష ఏపీడీ విజయలక్ష్మీ, తదితర అధికారులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి దోహదం చేసేవే క్రీడలు - వేణుగోపాల్ రెడ్డి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : శారీరక దృడత్వానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఎన్ టీ ఆర్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, శాసన మండలి సభ్యులు మరియు విప్ లేళ్ళ అప్పిరెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగరపాలక సంస్థ మేయర్ కావటి శివ నాగ మనోహర నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరి, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు షేక్. మహమ్మద్ ముస్తఫా, రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరి రావు , రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల సహాయ కార్పొరేషన్ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రీడా జ్యోతిని వెలిగించి, క్రీడాకారిణి సుప్రియ కు అందించారు. బెలూన్లు ఎగురవేసి క్రీడా పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ శారీరక దృడత్వానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహత పడతాయన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పెద్ద ఎత్తున క్రీడా పోటీలు నిర్వహించడం మొదటిసారి అన్నారు. జిల్లాలో 79,384 మంది పురుషులు మరియు 66,545 మంది మహిళలు వెరసి మొత్తముగా 1,45,929 మంది 15 సంవత్సరములు, ఆపై వయస్సు ఉన్న క్రీడాకారులు క్రీకెట్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో మరియు వాలీబాల్ క్రీడలు ఆడేందుకు ఉత్సాహంగా స్వచ్ఛందంగా గ్రామ, వార్డు సచివాలయాలలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. క్రీడల నిర్వహణకు 231 క్రీడా ప్రాంగణాలను మరియు 236 పిఈటి / పీడీ లను ఎంపిక చేసి వారికి శిక్షణ కల్పించి క్రీడాపోటీలను సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆడుదాం ఆంధ్ర రాష్ట్ర స్థాయి ప్రారంభ కార్యక్రమాన్ని స్థానిక లయోలా పబ్లిక్ స్కూల్ నందు డిసెంబర్ 26న తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పాల్గొని ప్రారంభించడం జరిగిందన్నారు. డిసెంబర్ 26వ తేదీ నుండి జనవరి 9వ తేదీ వరకు సచివాలయ స్థాయిలో పురుషులకు 3558, మహిళలకు 2654 వెరసి మొత్తముగా 6,212 పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. మండల స్థాయిలో పురుషులకు 2709, మహిళలకు 2694 వెరసి మొత్తముగా 5,403 పోటీలను జనవరి 10వ తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించడం జరిగిందన్నారు. నియోజకవర్గ స్థాయిలో పురుషులకు 95, మహిళలకు 95 వెరసి మొత్తముగా 190 పోటీలను జనవరి 24వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహించడం జరిగిందన్నారు. నియోజ కవర్గ స్థాయిలో గెలుపొంది మొదటి మూడు(3) స్థానాలలో నిలిచిన టీం లో వున్న అందరు క్రీడా కారులకు మేడల్స్ మరియు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. క్రీకెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడాకారులకు మొదటి నగదు బహుమతిగా 35వేల రూపాయలు, 2వ నగదు బహుమతిగా 15వేల రూపాయలు, 3వ నగదు బహుమతిగా 5వేల రూపాయలు అందించడం జరిగిందన్నారు. అలాగే బ్యాడ్మి%శీ%టెన్ క్రీడాకా రులకు మొదటి నగదు బహుమతిగా 20వేల రూపాయలు, 2వ నగదు బహుమతిగా 10వేల రూపాయలు, 3వ నగదు బహుమతిగా 5వేల రూపాయలను ఈరోజు నుండి క్రీడాకారుల బ్యాంక్ ఖాతాలకు జమ చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన 70 టీములకు (మహిళా టీములు-35, పురుషులు టీములు-35) పోటీలు ఈరోజు నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకు సత్యసాయి మరియు ఎన్టీఆర్ స్టేడియంలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. శాసన మండలి సభ్యులు మరియు ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి స్థానిక లయోలా పబ్లిక్ స్కూల్ లో జనవరి 26వ తేదీన ప్రారంభించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం జిల్లాలో సజావుగా, విజయవంతగా జరుగుతున్నాయని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కలిగిన క్రీడా కారులను గ్రామ స్థాయి నుంచి గుర్తించేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం దోహద పడుతుందన్నారు. ఈ క్రీడల వల్ల శారీరక దృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలిగి సంపూర్ణ ఆరోగ్యాని పొందుతారన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ క్రీడలను ప్రోత్సహిస్తున్నారన్నారు. జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులందరికి అభినందనలు తెలుపుతున్నామన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర జిల్లా స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ అభినందనలు తెలుపుతున్నానన్నారు. డిసెంబర్ 26 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి స్థానిక లయోలా పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ క్రీడా పోటీలలో పాల్గొనేందుకు స్వచ్ఛంధంగా 1,45,929 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారని తెలిపారు. అప్పటి నుండి ప్రతి గ్రామం, మండల స్థాయిలో జరిగిన క్రీడా పోటీలలో క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. క్రీడా పోటీలను ప్రోత్సహించేందుకు పారితోషికంతో పాటు మెరిట్ సర్టిఫికెట్లు కూడా క్రీడాకారులకు అందించడం జరిగిందన్నారు. ఈ రోజు నుండి జరిగే జిల్లా స్థాయి పోటీలలో క్రీడా స్ఫూర్తితో ఆటలలో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత పొంది జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి ముఖ్యమంత్రికి అండగా వుండాలని ఆకాంక్షించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు షేక్. మహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నారన్నారు. జిల్లాలో జరిగిన పోటీలు చాలా చక్కగా జరుగుతున్నాయన్నారు. చిన్నప్పటి నుండి తనకు ఆటల పోటీలపై ఆసక్తి వున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. నగరపాలక సంస్థ మేయర్ కావటి శివనాగ మనోహర నాయుడు మాట్లాడుతూ జిల్లా స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులందరికి అభినందనలు తెలుపుతున్నారన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి గారు గ్రామాల్లోని క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీలలో ప్రతిభావంతులు గుర్తింపు పొందుతారన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఏడాది నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేయడం అభినందనీయమన్నారు. జిల్లా స్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు కూడా అర్హత పొంది జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరి రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ చక్కగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులకు అభినందనలు తెలుపుతున్నానన్నారు. జిల్లా స్థాయి క్రీడాపోటీల ప్రారంభోత్సవంలో భాగంగా మంగళగిరి - తెనాలి జట్ల మధ్య జరిగిన కబడ్డీ పోటీలను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి , శాసన మండలి సభ్యులు మరియు ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి , జెడ్పీ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా , సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగరపాలక సంస్థ మేయర్ కావటి శివనాగ మనోహర నాయుడు , కమిషనర్ కీర్తి చేకూరి, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు షేక్. మహమ్మద్ ముస్తఫా, రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరి రావు తిలకించారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె.చంద్ర శేఖర రావు , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.స్వాతి , ఆర్డిఓ శ్రీఖర్, పీడీ డ్వామా వెంకట శివరామి రెడ్డి , డి ఎస్ డి ఓ వెంకటేశ్వర రావు, ఎస్ ఈ పంచాయితీ రాజ్ బ్రహ్మయ్య , డిటీసి కరీం , డీడీ సోషల్ వెల్ఫేర్ మధుసూధన రావు, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడి సువార్త , జిల్లా ఉపాధి అధికారి రఘు, డీడీ గ్రౌండ్ వాటర్ వందనం , కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ మహబూబ్ బాష, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ బాలవజ్రబాబు, జిల్లా అధికారులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# స్టాల్ గర్ల్స్ హైస్కూల్లో మంచినీటి వసతి కల్పించాలి

గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలోని స్టాల్ గర్ల్స్ పాఠశాల నందు జరిగిన వైయస్సార్ ఆసరా కార్యక్రమానికి హాజరైన మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడుని స్టాల్ గర్ల్స్ పాఠశాల హెడ్మిస్ట్రెస్ ఆనంద్ కుమారి, వారి సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి స్టాల్ గర్ల్స్ స్కూల్ ఎన్నో దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిందని,ఈ స్కూల్ నందు సుదూర గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద బాలికలకు ఉచితంగా విద్యను అందిస్తున్నామని,అలాగే ప్రభుత్వం అందిస్తున్న మిడ్ డే మీల్స్ కూడా అందిస్తున్నామని,కానీ విద్యార్థినులకు త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో విద్యార్థినుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని స్టాల్ గర్ల్స్ పాఠశాలకు నగర పాలక సంస్థ నుండి ఉచిత మంచినీటి కుళాయి మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఇందుకు,సానుకూలంగా స్పందించిన గుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు,సదరు పాఠశాల యొక్క చరిత్రను మరియు వారు చేస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకొని నగర పాలక సంస్థ తరఫు నుండి మంచినీటి కుళాయి ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు సాదు ఉమామహేశ్వరి రాజేష్,బూసి రాజలత,కాంద్రుకుంట గురవయ్య,గేదెల నాగరంగమణి రమేష్,పాఠశాల ఉపాధ్యాయులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# పొన్నూరు రూరల్ సీఐగా వై. కోటేశ్వరరావు




పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు రూరల్ పోలీస్ స్టేషన్ సిఐగా వై. కోటేశ్వరరావు గురువారం రూరల్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గుంటూరు విఆర్ నుంచి సాధారణ బదిలీల్లో భాగంగా పొన్నూరు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. పొన్నూరు మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో శాంతి భద్రతలు తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు .సిబ్బంది సీఐ కోటేశ్వరరావు ను అభినందించారు.

# ప్రధమ స్థానం కైవసం చేసుకున్న గోరంట్ల సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల విద్యార్థినిలు



గుంటూరు, మేజర్ న్యూస్ : స్థానిక గోరంట్లలోని మహిళ కళాశాల విద్యార్థులు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో చలపతి ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన అంతర్ కళాశాల చదరంగా పోటీలలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. అంతర విశ్వవిద్యాలయ చదరంగ పోటీలకు విద్యార్థినిలు ఎంపికయ్యారు. గెలుపొందిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్ రె డాక్టర్ . ఫాతిమారాణి అభినందించారు. విద్యతోపాటు క్రీడారంగంలో ప్రోత్సహిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఫిజికల్ డైరెక్టర్ గంజి బాల చెవిరెడ్డి, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ కె. సుస్మిత లను అభినందించారు.

# షుగర్ , బీపీలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రస్తుత సమాజంలో అధిక బీపీ, షుగర్ బాధితుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతుందని ఈ పరిస్థితులలో ప్రతి ఒక్కరు అధిక బిపి షుగర్లపై శాస్త్రీయ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్ సి డి) వైద్యాధికారి డాక్టర్ ఏ శ్రావణ బాబు అన్నారు .గురువారం ఉదయం గుంటూరులోని 2/1 బ్రాడీపేటలో గల ఎస్. హెచ్ .ఓ సమావేశ మందిరంలో డాక్టర్ టి సేవ కుమార్,డాక్టర్ పి.కోటేశ్వర రావు సంయుక్తంగా రచించిన"డయాబెటిస్ -హైపర్ టెన్షన్- తెలుసుకోవలసిన విషయాలు- తీసుకోవలసిన జాగ్రత్తలు" పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించి ప్రసంగించారు. సభకు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్, అధ్యక్షులు టి సేవ కుమార్ అధ్యక్షత వహించారు. డాక్టర్ శ్రావణ బాబు ప్రసంగాన్ని కొనసాగిస్తూ సంయుక్త గుంటూరు జిల్లాలో తాము జరిపిన సర్వేలో ప్రతి వందమందిలో 22 మందికి మధుమేహం, 25 మందికి అధిక రక్తపోటు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వీరందరికీ వైద్య సలహాలు, మందులు అందించడం జరుగుతుందన్నారు .అయితే అధికబీపీ ,షుగర్ వ్యాధులపై సరైన శాస్త్రీయ అవగాహన లేనందున ,సక్రమంగా చికిత్స పొందకుండా వాటి కాంప్లికేషన్లకు గురైన తర్వాత ఆసుపత్రులను ఆశ్రయించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా అధికబీపీ గలవారు పక్షవాతం ,గుండెపోటుకు గురైన తర్వాతే వైద్యుల్ని సంప్రదిస్తున్నారు .అలానే మధుమేహం బాధితులు రెటినో పతికి ,న్యూరో పతికి, నెఫ్రోపతికి గురైన తర్వాతనే వైద్యుని సంప్రదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .తొలి దశలోనే గుర్తించి ..వెంటనే వైద్యుని సంప్రదించి సక్రమంగా చికిత్స పొందడం ద్వారా కాంప్లికేషన్లను పూర్తిగా నిరోధించవ చ్చునన్నారు. ఈ పరిస్థితులలోఅధిక బీపీ ,షుగర్ వ్యాధులపై ఒక మంచి పుస్తకాన్ని సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రజలకు అందించటం చాలా సంతోషకరమన్నారు. ఇద్దరు వైద్యులు డాక్టర్ టీ. సేవకుమార్ ,డాక్టర్ పి కోటేశ్వరరావు తమ 30 సంవత్సరాల అనుభవాలతో రచించిన ఈ పుస్తకం ప్రతి ఒక్కరికి ఎంతో ప్రయోజనక రంగాఉంటుందన్నారు.తెలుగు భాష వచ్చిన ప్రతి ఒక్కరికి అర్థమయ్యే భాషలో పుస్తకాన్ని రాయడం జరిగిందన్నారు.

# విజ్ఞాన్స్... మహోత్సాహం



-అద్భుత ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులు

-కళతో ప్రజలను చైతన్యపరిచా : చిందు యక్షగానం ఆర్టిస్ట్ గడ్డం సమ్మయ్య

-సహజ శక్తులను ఉపయోగించాలి

-మ్యూజిక్ కంపోజర్ రఘు కుంచె

-వారే త్వరగా స్థిరపడుతారు

-విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

-ఘనంగా ప్రారంభమైన విజ్ఞాన్స్ మహోత్సవ్

**ఇంట్రో.... విజ్ఞాన్ కళాశాలలో విజ్ఞాన్ మహోత్సవ వేడుకలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి... వివిధ రాష్ట్రాల నుంచి 50 వేల మంది పైగా ఈ మహోత్సవాలకు హాజరయ్యారు .. అనేకమంది విద్యార్థులు వారి ప్రాంతాల్లోని కళలను అద్భుతంగా ప్రదర్శిస్తూ విద్యార్థులను అలరించారు. యక్షగానం, మ్యూజిక్ కంపోజ్ తో విద్యార్థులను మైమరపించారు. ప్రేక్షకులకు రెండు కళ్ళు చాలా అంత వినోదం పంచారు. .. రికార్డులు హోరెత్తంత.. గుండెల్లో స్ఫూర్తి నింపేంత.. మది పులకించేంత.. ఆటల మందారాలను చూసి మురిసిపోయేంత.. తుళ్లింతలు.. కేరింతలతో మూడురోజుల పాటు విద్యార్థుల సందడితో విజ్ఞాన్ యూనివర్సిటీ ప్రాంగణం పులకించిపోయింది.....**





గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : కళకళలాడే జాతీయ స్థాయి విజ్ఞాన్స్ మహోత్సవ్-2కె24 పండుగను చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. విజ్ఞాన్స్ మహోత్సవాన్ని ఈ ఏడాది వినూత్నంగా



నిర్వహించడంతో జాతీయస్థాయిలో క్రికెట్ చాంపియన్‌షిప్ పోటీలను ప్రారంభించారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జాతీయ స్థాయి విజ్ఞాన్ మహోత్సవం గురువారం వైభవంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిందు యక్షగానం ఆర్టిస్ట్ గడ్డం సమ్మయ్య (పద్మశ్రీ అవార్డు గ్రహీత-2024) మాట్లాడుతూ చిందు యక్షగానం కళతో వేలాది మంది ప్రజలను చైతన్యపరిచానని అన్నారు. అతి చిన్నవయస్సు నుంచే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలైన మద్యపాన నిషేధం, అక్షరాస్యత, కుటుంబ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, హెచ్ఐవీ వంటి కార్యక్రమాలపైన వేలాది ప్రదర్శనలు ఇచ్చి ప్రజల్లో చైతన్యం తెచ్చానన్నారు. అర్జునుడు, శ్రీకృష్ణుడు, కీచకుడు, కంసుడు, హిరణ్యకశ్యపుడు, రావణాసురుడు, ప్రహ్లాదుడు, మార్కేండేయుడు వంటి పాత్రలు ధరించానన్నారు. ఆలిండియా రేడియో, ఆకాశవాణి, దూరదర్శన్ ద్వారా కూడా అనేక ప్రదర్శనలు ఇచ్చానని విద్యార్థులకు తెలియజేసారు. పలువురు ప్రముఖుల చేతుల మీదుగా వివిధ రకాల అవార్డులను కూడా స్వీకరించానని వెల్లడించారు. గ్రామీణ ప్రాంత కళైన చిందు యక్షగానానికి నేను చేస్తున్న సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు చదువుకే పరిమితం అవ్వకుండా యోగ, సంగీతం, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో ముందు వరుసలో ఉండాలన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్‌ను నిర్వహించారు.

**సహజ శక్తులను ఉపయోగించాలి : ఇండియన్ మ్యూజిక్ కంపోజర్ రఘు కుంచె**

యువతలో అంతర్లీనంగా సృజనాత్మక శక్తులు ఉంటాయని, ఈ సృజనాత్మకతను వెలికి తీయడానికే ఈ మహోత్సవాలన్నారు. చదువు అంటే పుస్తకాలు ఒక్కటే కాదని, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా పార్యాంశాలేనన్నారు. యువత తమ సహజ శక్తులను దేశ ప్రయోజనాలకు ఉపయోగించాలన్నారు. యువత కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు తలుచుకుంటే ఏదైనా సాధ్యమేనన్నారు. విలువలతో కూడిన విద్య జీవితాన్ని ఉన్నత స్థానంలో నిలబెడుతుందని చెప్పారు. దేశానికి నైపుణ్యం ఉన్న యువత అవసరం ఎంతో



ఉందని, అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణంలో వారు భాగస్వాములు కావాలని సూచించారు.

**వారే త్వరగా స్థిరపడుతారు : విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య**

విజ్ఞాన్స్ యూనివర్సిటీ గడిచిన 20 సంవత్సరాల నుంచి ఎప్పుడూ ఆగకుండా



విజ్ఞాన మహోత్సవాన్ని నిర్విరామంగా చేస్తున్నామని తెలియజేసారు. విద్యార్థులు ఫిజికల్‌గా ఫిట్‌గా ఉన్నట్లైతే మెంటల్‌గా స్ట్రాంగ్‌గా ఉంటారని తెలిపారు. మహోత్సవాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఒకరితో మరొకరు ఎలా మెలగాలి? బృంద సమూహంగా ఎలా పనిచేయాలనే విషయాలు తెలుస్తాయన్నారు. ఎవరైతే ఇటువంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారో వారే అందరికంటే ముందుగా జీవితంలో స్థిరపడుతారని పేర్కొన్నారు.

**75 ఈవెంట్ల నిర్వహణ**

విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహోత్సవ్‌లో మొత్తం 75 ఈవెంట్లను ప్రారంభించారు. తొలుత నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌లో వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, చెస్, అథ్లెటిక్స్, త్రోబాల్ తదితర క్రీడాంశాల్లో జాతీయస్థాయిలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. వీటితోపాటు కల్చరల్స్, లిటరరీ, ఫైన్ ఆర్ట్స్, ఫ్యాషన్, మ్యూజిక్, డాన్స్, స్పాట్‌లైట్, థియేటర్ ఆర్ట్స్ వంటి తదితర రంగాలను కలుపుకుని సాంకేతిక, సాంస్కృతికాంశాల్లో జాతీయస్థాయిలో పోటీలను ప్రారంభించారు. పారా అథ్లెటిక్స్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్స్‌ను ప్రారంభించారు.

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు**

మహోత్సవ్-2కె24 సంబరాల్లో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా అలరించాయి. కళాకారులు పలు నృత్య రూపకాలకు అనుగుణంగా నర్తించి మంత్రముగ్ధుల్ని చేశారు. ముఖ్యంగా జానపద, శాస్త్రీయ



నృత్య ప్రదర్శనలు ఓలలాడించాయి. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే ధ్యానం, యోగాతోనే సాధ్యమని చూపించిన నృత్య ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది. అనంతరం కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన " క్రాకర్స్ షో" ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమంలో విజ్ఞాన్ సంస్థల చైర్మన్ డాక్టర్ లావు



రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళలకు ప్రభుత్వం అండ

### ఆసరా నిధులను సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి జోగి రమేష్





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని మహిళలకు అండగా నిలుస్తూ, వారిని ఆర్థికంగా చేయూతను ఇచ్చేందుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న ఆసరా నిధులను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి, పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ పేర్కొన్నారు. గురువారం ఆయన కృష్ణాజిల్లాలోని పెనమలూరు నియోజకవర్గం ఉయ్యూరు మానఫలం ఆకునూరు జిల్లా పరిషత ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నాలుగో విడత వైయస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని అందించారు. ఉయ్యూరు మండలంలో 768 స్వయం సహాయక సంఘాలలో 7,577 మంది సభ్యులు ఉంటే వీరికి 25 కోట్ల 40 లక్షల 11 వేల 746 రూపాయలు నిధులు జమ కాగా, నేడు ఆకునూరు గ్రామంలో 76 స్వయం సహాయక సంఘాల లోని 766 మంది సబ్యులకు ఇప్పటివరకు 3 కోట్ల 51 లక్షల 19 వేల 087 రూపాయలు, చిన ఓగిరాల గ్రామంలో 69 స్వయం సహాయక సంఘాలలోని 683 మంది సబ్యులకు ఇప్పటివరకు పొదుపు మహిళా సంఘాలకు 2 కోట్ల 10 లక్షల 36 వేల 068 రూపాయలు, పెద ఓగిరాల గ్రామంలో 72 స్వయం సహాయక సంఘాలలోని 723 మంది సబ్యులకు ఇప్పటివరకు 2 కోట్ల 66 లక్షల 368 రూపాయలు, అలాగే గండిగుంట గ్రామంలో 114 స్వయం సహాయక సంఘాలలోని 1,124 మంది సబ్యులకు ఇప్పటివరకు 4 కోట్ల 20 లక్షల 91 వేల 128 రూపాయల నిధులకు సంబంధించిన చెక్కులను మంత్రి జోగి రమేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా పథకం వల్ల మహిళా సాధికారత మరింత మెరుగుపడి, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలలోని పేద మహిళల ఆర్థిక పురోగతికి దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం తీసుకొన్న ఈ నిర్ణయం ద్వారా మనం ఆర్థికంగా అభివృద్ధి చెంది మన కుటుంబాలు ఆనందంగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఈ పథకంను తీసుకొని రావడం జరిగిందని వివరించారు. ప్రభుత్వం చేపట్టే విధానాల్లో ఇంటిల్లిపాదిని శక్తివంతులుగా చేసే ప్రయత్నంలో భాగమే ఇదని, మహిళలను ఆర్థికంగా ఎదిగేందుకు అనేక రూపేణా ఆర్థిక సహాయాన్ని అందిస్తూ, ఇంటిలో యజమానురాలుగా మిమ్మల్ని నిలబెట్టేలా చేస్తున్న ప్రభుత్వాన్ని గుర్తించాలన్నారు. ఈ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని మంత్రి జోగి రమేష్ కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు మహిళలకే లబ్దిచేకూరేలా ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఒక మహిళ బాగుంటే ఇంటిల్లపాది ఆనందంగా ఉంటారనే ఉద్దేశ్యంతో ఈ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని, అటువంటి మహిళలు పేదరికం నుండి సమాజంలో గౌరవంగా తిరిగేలా ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఓటర్లను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కార్యక్రమాలను అమలు చేయడం లేదని, 8వ తరగతి విద్యార్థులకు అమ్మఒడి, ట్యాబులు పంపిణీ, నాడు నేడుతో విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకు వచ్చిన సంగతిని ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు మండల ఎంపీపీ చీలి కల్పన, వైస్ ఎంపీపీ గంజి స్వర్ణ కుమారి, చెరకు అభివృద్ధి మండలి చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ రమాదేవి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని వెంకటేశ్వరరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జంపాన కొండలరావు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు,ఆకునూరు, చిన ఓగిరాల, పెద ఓగిరాల, గండిగుంట గ్రామాల సర్పంచులు, ఎంపీడీవో ఉమాదేవి, తాసిల్దారు మస్తాన్, వెలుగు సిబ్బంది, వివిధ శాఖల మండల అధికారులు,పెద్ద సంఖ్యలో పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.



### తెలుగు మహిళ సర్వసభ్య సమావేశం

**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** సింగ్ నగర్ సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం తెలుగు మహిళ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బోండా ఉమ మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం, పార్టీ జనసేన పార్టీ మహిళలందరూ కూడా ఓట్ల వెరిఫికేషన్ కార్యక్రమంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలలో వారి,వారి డివిజన్లో పాల్గొనాలని, అలాగే అందరూ కూడా మహిళలకు ఇంటింటికి వెళ్ళి,మహిళలతో నిత్యం మాట్లాడి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినాక మహిళలకు జరిగే మంచిని వివరించి, తెలుగుదేశం పార్టీకి మహిళల మద్దతు కూడగట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలుగుదేశం, జనసేన ప్రకటించినటువంటి మినీ మేనిఫెస్టో సూపర్ 6 దీనిలో మహిళలందరికీ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలు చొప్పున ఇవ్వడం, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు ఇవ్వడం, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతుకు సంవత్సరానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం,20 లక్షల మంది యువతకు ఉపాధి నిరుద్యోగులకు యువకులం నిధి నుంచి నెలకు 3,000 నిరుద్యోగ భృతి, ఇంటింటికి మంచినీరు పథకం, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి,వారికి అన్ని విధాల అండ, అలాగే పేదలను సంపన్నలను చేసే పి4 ఐదేళ్లలో కనీసం రెట్టింపు ఆదాయం గురించి, పూర్ టూ రిచ్ అనే పథకాలు వంటివి వారికి పాంప్లెట్ రూపంలో అందజేసి వివరించాలని, కాబట్టి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం చారిత్రాత్మక అవసరమని, నారా చంద్రబాబునాయుడు పాలనతో మరల తిరిగి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాత రోజులు తిరిగి వస్తాయని, ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో అందరికీ వివరించాలని, రాబోయేది తెలుగుదేశం,జనసేన కోటమీదే అని చాటి చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, మాజీ కార్పొరేటర్లు పైడి తులసి, ఎరుబోతు శ్రావణి, లబ్బా దుర్గా, మురళీదేవి, ఫర్విన్, భాగ్యలక్ష్మి, మాచర్ల పావని, గరిమెళ్ల రాధిక, నాగ మణి, సుల్తానా, సత్య, రాణి, గౌసియ తదితరులు పాల్గొన్నారు..

# పేదవాడి గెలుపు జగన్ గెలుపు



**పార్టీలు చూడకుండా పథకాలు ఇస్తున్న జగన్‌ని పార్టీ వ్యక్తిగా చూడొద్దు**

**అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలి**

**ఆసరా చెక్కులు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సింహాద్రి**

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికలు పెత్తందారులకు -పేదలకు మధ్య యుద్ధం అని ప్రకటించిన సీఎం జగన్మోహన్ రెడ్డి గెలుపు పేదల గెలుపని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చెప్పారు. స్థానిక టీటీడీ కళ్యాణ మండపం ఆవరణలో నాలుగవ విడత ఆసరా చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది. మండలంలోని 7635 మంది వైఎస్సార్ క్రాంతి పథం సభ్యులకు రూ.9.35 కోట్లు ఆసరా చెక్కులను ఎమ్మెల్యే సింహాద్రి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ అసరా అందుకున్న వారిలో అన్ని పార్టీల మహిళలు ఉన్నారని, పార్టీ జెండాలు చూడకుండా అందరికీ పథకాలు అందించిన జగన్ మోహన రెడ్డి ని పార్టీ నాయకుడిగా చూడకుండా అందరివాడుగా చూసి వచ్చే ఎన్నికల్లో ఆదరించాలని ఎమ్మెల్యే కోరారు. జగన్ బటన్ నొక్కడం తప్ప చేసిందేమీ లేదని ప్రతిపక్ష పార్టీ నాయకులు చేస్తున్న విమర్శలను మీ గ్రామంలో జరిగిన సచివాలయ భవనం, వెల్నెస్సెంటర్, ఆర్బీకే నాడు-నేడు స్కూల్స్ భవనాలు చూపించి తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. కోట్లు ఖర్చుపెట్టి పెద్ద పెద్ద భవనాలు కట్టడం అభివృద్ధి కాదని పేదల బతుకుల్లో మార్పు తీసుకురావడం కూడా అభివృద్ధేనని ఎమ్మెల్యే చెప్పారు. అవనిగడ్డ నియోజకవర్గంలో చంద్రబాబు రైతుల భూములకు చుక్కలు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తే సీఎం జగన్మోహన్ రెడ్డి చుక్కలను తీయించి రైతులకు గొప్ప మేలు చేశారన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు చాలా వరకూ నెరవేరాయని, అవనిగడ్డలో కిడ్నీడయాలిసిస్ కేంద్రం ద్వారా రోగులకు సేవలందిస్తున్నారని, ఎదురుమొండి -ఏటిమొగ వారధికి నాబార్డు ద్వారా నిధులు మంజూరు అయ్యాయని టెండర్ల దశ పూర్తవగానే శంకుస్థాపన పనులు చేపడతామన్నారు. అవనిగడ్డలో డంపింగ్ యార్డు తరలింపుకు ఆదేశాలు వచ్చినా వేరే ప్రాంతానికి వెళ్ళకుండా జనసేన నేతలు ప్రజలను రెచ్చగొట్టి అడ్డుకుంటున్నారని చెప్పారు. అవనిగడ్డ-కోడూరు రహదారి సమస్య ఒకటి పరిష్కారం కాలేదని, దానిని కూడా త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మేము చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి ఓటు వేయమని అడుగుతున్నామని, ప్రతిపక్ష పార్టీలకు తాము చేసిన పనులు చూసి ఓటేయమని చెప్పే ధైర్యం లేదని ఎమ్మెల్యే సింహాద్రి ఎద్దేవా చేశారు. తొలుత ఎమ్మెల్యే సింహాద్రి, ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్చార్జి కడవకొల్లు నరసింహారావు, పార్టీ యువనేత సింహాద్రి వికాస్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ తుంగల సుమతీదేవి, అవనిగడ్డ, రామకోటిపురం సర్పంచ్ లు గొరుముచ్చు ఉమా, లక్ష్మీతిరుపతమ్మ, ఎంపీటీసీలు గోళ్ళ కృష్ణకుమారి, మేడికొండ విజయలక్ష్మీ, బడే రమాదేవితో పాటు పలువురు మహిళలు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వైఎస్సార్ క్రాంతిపథం ఏపీ రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల సచివాలయ కన్వీనర్ షేక్ నజీర్ బాషా, పార్టీ యువజన విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి గాజుల జయగోపాల్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, సీసీలు, బుక్ కీపర్ లు పాల్గొన్నారు.





## సారా అమ్మకం దారుల పై దాడులు నిర్వహించిన తాలుక ఎస్ఐ కె చాణిక్య



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశాలతో, డిఎస్పీ యూ. నాగ రాజు, ఆర్.పేట సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాలుక ఎస్ఐ కె. చాణిక్య సారా అమ్మకం దారుల పై దాడులు నిర్వహించారు. రాబడిన సమాచారం మేరకు బందరు మండలం పల్లే తుమ్మలపాలెం గ్రామంలో సారా అమ్మకాలు చేస్తున్న ఒక మహిళ ను అదుపులోనికి తీసుకొని ఆమె వద్ద నుండి 10 లీటర్ల సారా ను స్వాధీనం చేసుకున్నారు. పేకాట, కోడి పందాలు, అక్రమ మద్యం, సార విక్రయాలు చేసిన, అసాంఘిక కార్యలాపాలకు పల్పాడిన ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని తాలుక ఎస్ఐ కె.చాణిక్య పేర్కొన్నారు.

## మోగా డీఎస్సీ కావాలి



అవనిగడ్డ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మోగా డిఎస్సీని విడుదల చేయాలని డిఎస్సీ విద్యార్థులు రోడ్డెక్కారు. బుధవారం రాత్రి అవనిగడ్డ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద డిఎస్సీ విద్యార్థులు నిరసనలు తెలియచేశారు. నిరుద్యోగ జెఎసి రాష్ట్ర కన్వినర్ షేక్ సిద్దిక్ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను ఓడించి అసెంబ్లీ గేటు కూడా తాకకుండా చేస్తామని అన్నారు. నిరసన కార్యక్రమంలో గతంలో చంద్రబాబు నాయుడు 18 వేల పోస్ట్ లతో డిఎస్సి ఇస్తే ప్రతిఏటా డిఎస్సీ ప్రకటిస్తామని 23 వేల పోస్టు ఇస్తామని 5 సంవత్సరాలు కాలక్షేపం చేసి ఎన్నికల ముందు కేవలం 6100 ఉద్యోగాలతో మిని డిఎస్సీ ప్రకటించి వైసిపి ప్రభుత్వం తమను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసన తెలియచేస్తున్న డిఎస్సీ విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్.సి సెల్ నాయకులు ఎం ఆదినారాయణరావు, మేడికొండ విజయ్, కోట సాయిలతో పాటు పలువురు టిడిపి నేతలు పాల్గొని నిరసనకు సంఘీభావం తెలిపి రానున్న తెలుగుదేశం, జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో మోగా డిఎస్సి విడుదల చేస్తామని వారికి హామీ ఇచ్చారు.

## మధ్యాహ్న భోజన పథక కార్మికుల నిరసన




నందిగామ, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్: ఏపీ మధ్యాహ్న భోజ నం పథకం కార్మికుల యూనియన్ సిఐటి యు నందిగామ కమి టీ ఆధ్వర్యంలో నందిగామ మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం నందిగామ విద్యాశాఖ అధికారి పద్మావతి కి అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్ మాట్లాడు తూ. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రూ.10 వేలు వేతనం అమలు చెయ్యాలి అన్నారు.ప్రతి నెలా 5 వ తేది లోపు వేతనాలు, బిల్లులు చెల్లించాలి.రేషనలైజేషన్ పేరుతో స్కూల్స్ విలీనం చేయడం వల్ల ఉపాధి కోల్పోతున్న మిడ్డే మిల్స్ వర్కర్లకు ఉపాధి భద్రత కల్పించాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూచార్జీ రూ. 20/- లు ఇవ్వాలి.ధరల పెరుగుదలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలి.ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. అంత్యక్రియలకు రూ.20,000/- లు ఇవ్వాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి వి.ఏసోబు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయక్, మధ్యాహ్నం భోజనం నందిగామ మండల కార్యదర్శి ఆదూరు సుశీల, కోయల నాగేంద్ర, తాటి తులసమ్మ,షేక్ మస్తాన్ బి,జి.పుల్లమ్మ,నాగమలేశ్వరి,అరుణ,సరస్వతి, లక్ష్మీ దుర్గ, జయలక్ష్మి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ పై దేశ ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : కేంద్ర బడ్జెట్ పై దేశ ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్, ప్రముఖ న్యాయవాది, సోడి శెట్టి బాలాజీ రావు అన్నారు. గురువారం తన కార్యాలయంలో సోడిశెట్టి బాలాజీరావు మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2024వ సంవత్సరం మధ్యంతర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టి దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేశారన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనం చేకూర్చే కీలక ప్రకటనలు చేశారు అన్నారు. రూఫ్ టాప్ సోలార్ పాలసీ కింద కోటి ఇళ్లకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించనున్నట్లు ప్రకటించారని, ఆర్థిక మంత్రి విద్యుత్ బిల్లుల నుంచి విముక్తికి కొత్త సోలార్ పథకం ప్రకటించినట్లు చెప్పారు అన్నారు. అలాగే సొంత ఇళ్లులేని పేద, మధ్యతరగతికి చెందిన వారికి తీపి కబురు చెప్పారు అన్నారు. వచ్చే ఐదేళ్లలో పీఎం ఆవాస్ యోజన కింద 2 కోట్ల ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. తద్వారా బస్తీలు, అద్దె ఇళ్లలో ఉంటున్న వారి సొంతింటి కలను సాకారం చేస్తామన్నారు. అలాగే పాడి రైతులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక సమగ్ర కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు. నానో యూరియా తర్వాత పంటలకు నానో డీఏపీ కింద ఎరువు అందజేస్తామని ప్రకటించారు. పరిశోధన, సృజనాత్మకకు రూ.లక్ష కోట్ల నిధి ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. జిల్లాలు బ్లాక్‌ల అభివృద్ధి కోసం రాష్ట్రాలతో కలిసి పనిచేస్తామని నిర్మలా సీతారామన్ ప్రకటించారు అన్నారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో రాష్ట్రాలకు తోడ్పాటు అందిస్తామన్నారు. సంస్కరణల అమలుకు రాష్ట్రాలకు 50 ఏళ్ల పాటు రూ.75 వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందించనున్నట్లు ప్రకటించారు. విదేశీ పెట్టుబడులు గణనీయంగా పెరిగాయన్న ఆర్థిక మంత్రి విదేశీ పెట్టుబడులకు ఇది స్వర్ణయుగమన్నారు. మౌలిక వసతుల రంగానికి రూ.11.11 లక్షల కోట్ల కేటాయింపులు చేయనున్నట్లు ప్రకటించారు. నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలోని అంశాలు అన్నీ కూడా ఎంతో ప్రధానమైనవి ప్రజలకు ఉపయోగపడేవి అన్నారు. ఇలా 2024వ సంవత్సరం కేంద్ర బడ్జెట్ పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు మచిలీపట్నం నియోజకవర్గ ప్రజలందరి తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు.

# అసైన్మెంట్ పట్టాలు మంజూరు చేయుటకు చర్యలు తీసుకోవాలి



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : అర్హులైన భూమిలేని నిరుపేదలకు అసైన్మెంట్ పట్టాలు మంజూరు చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు తెలిపారు. గురువారం కలెక్టరేట్లో కలెక్టర్ వారి ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గత ఏడాది మే 22 తేదీన మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ పనులు ప్రారంభోత్సవానికి మచిలీపట్నం వచ్చిన సందర్భంగా ఇచ్చిన ఆదేశాల మేరకు, మచిలీపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు వారి కోరిక మేరకు మచిలీపట్నం మండల పరిధిలో మొత్తం 11 గ్రామాలలో (పోలాటి తిప్ప, కొత్తపల్లి తుమ్మలపాలెం, తాళ్లపాలెం, కానూరు, పెదపట్నం, పల్లె తుమ్మలపాలెం, కోన, రుద్రవరం, గుండుపాలెం, చిన్నాపురం, వాడపాలెం) 12,311.21 ఎకరాల భూమిని ప్రాథమికంగా గుర్తించి, ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించవలసిందిగా ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తయిన తర్వాత మొత్తం 12,311.21 ఎకరాల్లో 2193.74 ఎకరాలు 1570 మంది ఒరిజినల్ ఎస్సైన్దారులు లేదా వారి వారసుల స్వాధీనంలో ఉన్నట్లుగా గుర్తించడం జరిగిందని, 9,729.92 ఎకరాలు ఇతరుల స్వాధీనంలో ఉండి సాగు చేసుకున్నట్లుగా గుర్తించినట్లు, 387.55 ఎకరాలు అసైన్మెంట్ చేయుటకు వీలుపడని భూమిగా గుర్తించినట్లు తెలిపారు. ఏపీ ఎస్సైన్మెంట్ ల్యాండ్స్ చట్టం 1977 అనుసరించి ఇతరుల స్వాధీనంలో గల భూములకు, ఒరిజినల్ ఎస్సైనిదారులకు, ప్రస్తుతం అనుభవంలో ఉన్నవారికి నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. నోటీసులు అందిన 15 రోజుల లోపు వారి రాతపూర్వక సంజాయిషీ/ అభ్యంతరాలు మచిలీపట్నం తాసిల్దార్ వారికి సమర్పించవలసి ఉంటుందన్నారు. ఈ విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత గ్రామ వీఆర్వో లేదా మచిలీపట్నం తాసిల్దార్ లేదా ఆర్డీవో ని సంప్రదించవచ్చునని తెలిపారు. నిర్ణీత గడువు ముగిసిన తదుపరి మచిలీపట్నం తాసిల్దార్ ఒరిజినల్ అసైన్మెంట్ దారుల స్వాధీనంలో లేని ప్రభుత్వ భూములను ప్రభుత్వమునకు స్వాధీనపరచెదరని, అర్హులైన భూమిలేని నిరుపేదలకు అసైన్మెంట్ పట్టాలు మంజూరు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# పెదపట్నంలో జనసేన తెలుగుదేశం నాయకుల ఆత్మీయ సమావేశం



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జనసేన తెలుగుదేశం నాయకుల ఆత్మీయ సమావేశం బందరు మండలం పెదపట్నం గ్రామంలో ఇన్చార్జి బండి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని పలు సమస్యలను గ్రామస్తులు ప్రస్తావించారు. ముఖ్యంగా పెదపట్నం యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, క్రికెట్ కొరకు గ్రౌండ్ ఏర్పాటు చేయాలని శిథిలావస్థలో ఉన్న చర్చి గోడ నిర్మాణం చేపట్టాలని తెలిపారు. గ్రామంలో పలు సమస్యలు ప్రస్తావిస్తూ అభివృద్ధి పరచాలని తెలిపారు. గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో జనసేన టిడిపి ఐకమత్యంగా కలిసి ఎన్నికల కురుక్షేత్రంలో పాల్గొంటాయని పొత్తు ధర్మాన్ని పాటిస్తూ అపోహలకు తావు లేకుండా కలిసిమెలిసి పని చేస్తామని పెదపట్నం గ్రామం నుంచి అత్యధిక మెజార్టీని అందిస్తామని తెలిపారు. జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో సమస్యలను రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో సమసి పోతాయని పెదపట్నాన్ని అభివృద్ధి పరుస్తామని తెలిపారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరిచి రాష్ట్ర అభివృద్ధికి మన బిడ్డల భవిష్యత్తుకు సహకరించి అంబేద్కర్ కల్పించిన ఓటు అనే ఆయుధాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు. క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటుకు జనసేన టిడిపి ప్రభుత్వంలో స్థలాన్ని కేటాయించి అభివృద్ధి పరుస్తామని యువకులకు ఇంచార్జ్ బండి రామకృష్ణ వాగ్దానం చేశారు. తదుపరి గ్రామంలోని ఇరువురు విభిన్న ప్రతిభావంతులకు ఒక్కొక్కరికి 5000 చొప్పున ఇరువురికి 10,000 వేల రూపాయలు ఆర్థిక సాయం జన సైనికుల సహకారంతో బండి రామకృష్ణ అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి నాయకులు గడ్డాడ ప్రకాష్, దాసి యుగంధర్, కాకరకాంతరావు, బసవ ఏడుకొండలు, గరికిముక్కు ప్రసాద్, మండపాటిఅజయ్, యర్రంశెట్టి నాని, లక్ష్మయ్య, వీరామహేష్, అద్దాలసత్యనారాయణ, ఏలూరుఅర్జున్, అద్దాల పాండురంగారావు, దిండు మహేష్, జొన్నలసూర్య, గల్లా తిమోతి, బొమ్మసాని నరేష్, గడ్డంరాజు, వంపుగడవలచౌదరిజన్ను నాగరాజు, మహమ్మద్ సమీర్, పీతలనాగేశ్వరరావు, కొండామేస్త్రి, శ్రీపతివాకలరావు, ఉడుములబుజ్జి, ఈవనమణి బాబు, శాయనశివ, వడ్డీ చిరంజీవి, ఎరువశ్రీనివాస్, గున్నంవాసు, చిట్టూరి శివ, కూనపురెడ్డిప్రసాద్, మోకారవి, కర్రరామకృష్ణ, సుదర్శన్, వేములచక్రి, సాయికృష్ణ, ముద్దినేనిశివకుమార్, కొండిశెట్టి హర్ష, నూకలసాయిగణేష్, కొల్లేపల్లిగణేష్ జనసేన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలి



**నందిగామ, ఫిబ్రవరి 1,మేజర్ న్యూస్:** పట్టణంలో 2వ 9వ, 17వ వార్డుల లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు గడపగడపకు కరపత్రాలు పంచుతూ నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ఇవ్వనున్న మంచి పథకాల గురించి వివరించారు. రమణా కాలనీలో గత ప్రభుత్వ హయాములో ఎన్నో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు జరిగాయి కానీ ఈ వైకాపా ప్రభుత్వం గడిచిన ఐదు సంవత్సరాల నుంచి ప్రజలను మభ్య పెట్టడం తప్పితే చేసిందేమీ లేదు.ఎక్కడ వేసిన బొంగలి అక్కడే ఉంది కేవలం ఒక నాలుగు రోడ్లు వెడల్పు చేసినంతమాత్రం అభివృద్ధి అని అన్నారు.పట్టణంలోని ప్రజలంతా ఈ సైకో పరిపాలనను పారదోలడానికి సిద్ధంగా ఉన్నారు.రానున్న ఎన్నికలలో ఓటు అనే ఆయుధంతో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతాం అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఏచూరి రాము, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ, పట్టణ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ శ్రీనివాస చారి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శాఖమూరి స్వర్ణలత సీనియర్ నాయకులు శాఖమూరి వంశీధర్, షేక్ కాజా, మనుబోతుల శ్రీరామ్, వడ్డెల్లి సాంబశివరావు, పంగా సతీష్, కుప్పాకుల శ్రీనివాసరావు, కొమరగిరి సత్యనారాయణ, రవితేజ దామాల రవి, దారెల్లి బుజ్జి, అన్నం బుచ్చిబాబు, వీసం జగదీష్, రాటకొండ రమణ, చలమాల కృష్ణ, తంబాలపల్లి వెంకన్న, షేక్ మౌలాలి, షేక్ వద్దండు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో ప్రవేశాలకు ఆహ్వానం

**- 5వ తరగతి, ఇంటర్మీడియెట్‌లో ప్రవేశాలకు**

**ఈ నెల 23లోగా దరఖాస్తు చేసుకోవాలి**

**- గురుకుల విద్యాలయాల సంస్థ డీసీవో బి.సుమిత్రా దేవి**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లాలోని 13 డా. బీఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి, ఇంటర్మీడియట్, ఐఐటీ/ నీట్ శిక్షణతో కూడిన ప్రవేశాలకు ప్రకటన వెలువడిందని.. ఈ నెల 23లోగా దరఖాస్తు చేసుకోవాలని గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయకర్త బి.సుమిత్రా దేవి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అయిదో తరగతి, ఇంటర్మీడియట్ కలిపి 2,080 సీట్లు (5వ తరగతి నుంచి పదో తరగతి వరకు- 1040, జూనియర్ ఇంటర్ ఎంపీసీ- 440, బైపీసీ- 440, ఎంఈసీ-80, సీఈసీ- 80) ఉన్నట్లు వివరించారు. http://apbragcet.apcfss.in, http://apbragcet.apcfss.in/inter ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలని.. దరఖాస్తు సమయంలోనే గురుకులాన్ని ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఇంటర్‌లో అదనంగా నీట్, ఐఐటీ శిక్షణ కావాలనుకునే వారు ఆప్షన్ ఇచ్చుకోవాలన్నారు. వీరికి ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహిస్తారని.. ఉత్తమ ప్రతిభ చూపితే రాష్ట్రస్థాయికి ఎంపికై కర్నూలు, గుంటూరు, విజయవాడలోని కేంద్రాల్లో చేరవచ్చన్నారు. మార్చి 10న ప్రవేశ పరీక్ష ఉంటుందని.. ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు 10వ తరగతి సిలబస్, 5వ తరగతిలో ప్రవేశాలకు 4వ తరగతి సిలబస్‌లో పరీక్ష ఉంటుందని తెలిపారు. గురుకులాల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని.. వీటిని సద్వినియోగం చేసుకోవచ్చని సుమిత్రా దేవి సూచించారు.

**అర్హతలు:**

- అయిదో తరగతి ప్రవేశాలకు ఎస్సీ, ఎస్టీ వారు 01.09.2011 నుంచి 31.08.2015 మధ్య, ఓసీ, బీసీ విద్యార్థులు 01.09.2013 నుంచి 31.08.2015 మధ్య జన్మించి ఉండాలి.
- ఇంటర్ కోసం 2023-24 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షలకు హాజరు కావాలి.
- 3, 4వ తరగతులను సొంత జిల్లాలో గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదవాలి. కుటుంబ వార్షికాదాయం రూ. లక్ష దాటకూడదు.
- ఎస్సీ లకు 75 శాతం, ఎస్సీ కన్వర్టెడ్ క్రిస్టియన్-12, ఎస్టీ-6, బీసీ- 5, ఇతరులకు రెండు శాతం రిజర్వేషన్. వీరిలో దివ్యాంగులకు 3 శాతం, ప్రత్యేక విభాగాలకు చెందిన వారు, సైనిక ఉద్యోగుల పిల్లలకు 15 శాతం సీట్లు కేటాయిస్తారు.



## రాష్ట్రంలో సామాన్య మధ్యతరగతి ప్రజలు బ్రతకలేని పరిస్థితి

**కంచికచర్ల ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ :** వైసిపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు వారు చేస్తున్న అరాచకాలకు సామాన్య మధ్యతరగతి ప్రజలు బ్రతకలేని పరిస్థితి రాష్ట్రంలో దాపురించిందని నందిగామ మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో కంచికచర్ల గొట్టుముక్కల రోడ్డు లో గురువారం బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ, కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులతో కలిసి సౌమ్య పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి అధికార ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు అన్నింట దోచుకొని దాచుకోవాలని వారి ఆరాటాన్ని ప్రజలకు తెలియజేశారు ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన అటువంటి సిక్స్ ప్యాక్ నూతన మేనిఫెస్టో గురించి ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలను ప్రతి ఇంటి ఇంటికి తిరిగిప్రజలకు అందజేశారు పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు విద్యుత్ చార్జీల భారం మోయలేక ఎప్పుడు ఎప్పుడు ఎన్నికలు వస్తాయని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు ఈ ఎన్నికలు జగన్ని సాగనంపేందుకే అని ఆమె వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే ఒక్క చంద్రబాబునాయుడు వల్లే అవుతుందని అందుకు ప్రజలు రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేద్దామని సౌమ్య ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోగంటి బాబు, గుర్ర రామకృష్ణ, ఆర్ ఎస్ ప్రసాద్, గుత్తారత్నం తాడపనేని లక్ష్మణరావు,టౌన్ పార్టీ అధ్యక్షులు వేమ వెంకట్రావు,టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు పంచాయతీ వార్డు మెంబరగుత్తా ఓంకార్, గూడవల్లి గణేష్,ఆల్లడీ కోటేశ్వరరావు,మాజీ ఎంపిటిసి సభ్యురాలు బాణావత్ త్రివేణి, రొంపిచర్ల శ్యాము, బర్రె వాసు,కొంద్రులత, మండల ఎస్టి సెల్ నాయకులు బాణావత్ సైదులు, ఎన్టీఆర్ జిల్లా ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ బాణావత్ సుధాకర్, కేబుల్ ప్రసాద,నంబూరు దుర్గారావు, తోటపల్లి,షేక్ జానీ, బాజీ, షేక్ మస్తాన్, వనపర్తి వెంకటేశ్వరరావు, బుడ్డి సురేష,వల్లిపు శ్రీనివాసరావు, ఓర్సు రాజేష్, కొల్లి కొండ్ల మోహన్, కోపూరు ఫణి ప్రదీప్ తదితర దేశంలో కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడికి సన్మానం



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ ఆర్టీసీ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడిగా ఉంటూ 34ఏళ్లపాటు డ్రైవర్ గా సేవలందించిన కమల్ అహ్మద్ బుధవారం పదవీ విరమణ చేశారు. డిపో గ్యారేజీలో ఆయన పదవీ విరమణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం రాజేష్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం సమర్థవంతంగా సేవలు అందించిన కమల్ అహ్మద్ ఆదర్శప్రాయుడన్నారు. పాతతరం ఉద్యోగుల్లో దైవభక్తితో పాటు, సంస్థ అభివృద్ధికి కష్టపడి పనిచేసే మనస్తత్వం కూడా మెండుగా ఉంటుందన్నారు. ఎంప్లాయ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బాలాజీ మాట్లాడుతూ 3దశాబ్దాల పాటు నిబద్ధతతో పనిచేసిన కమల్ అహ్మద్ ప్రతీ ఉద్యోగికి ఆదర్శప్రాయుడన్నారు. అనంతరం ఉద్యోగులు, బంధుమిత్రులు కమల్ అహ్మద్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ సత్యనారాయణ, హెడ్ క్లర్క్ శ్రీనివాసరావు, ఎంప్లాయిస్ డిపో అధ్యక్షులు ఎంవీ రమణ, కార్యదర్శి కేవీఎస్ రావు, వివిధ యూనియన్ నాయకులు దారం ఏడుకొండలు, రాజేష్, ఉద్యోగులు పాల్గొన్నారు.




## ప్రోటోకాల్ పాటించని అధికారులు

**టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వరరావు**

**నందిగామ రూరల్ ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొండూరు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ ల భవనాలను నిబంధనలకు విరుద్ధంగా ప్రోటోకాల్ ను విస్మరించి సదరు కార్యాలయంలు ది 05/02/2024 సోమవారం ప్రారంభ మహోత్సవం చేయుచున్నారనీ తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాజీ గ్రామ సర్పంచ్ తోట నాగమల్లేశ్వరరావు జిల్లా కలెక్టర్ కు చేసిన ఫిర్యాదు ద్వారా తెలిపారు తెలిపారు.. సదరు ప్రారంభ సమయంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రోటోకాల్ అతిక్రమించి (ప్రోటోకాల్ కు విరుద్ధంగా)స్థల దాతల పేర్లు,ప్రభుత్వ అధికారుల పేర్లు, బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్(వెండర్), గ్రామ అధికార పార్టీ నాయకుల పేర్లతో,శిలాఫలకములు వేసి ప్రారంభించుటకు సిద్ధం చేయుచున్నారు. కావున పై విషయములను విచారించి ప్రోటోకాల్ అతిక్రమించకుండా, చర్యలు తీసుకోగలరని, ఒకవేళ ఎవరైనా అధికారులు ప్రోటోకాలుకు విరుద్ధంగా పని చేసినట్లయితే సంబంధిత శాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ రాజ్యాంగ హక్కులను కాలరాయకుండా చూడగలరని జిల్లా కలెక్టర్ వారికి చేసిన ఫిర్యాదు ద్వారా నాగమల్లేశ్వరరావు కోరారు.

## బీజేపీ జిల్లా ఎలక్షన్ కార్యాలయాలు ప్రారంభం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మచిలీపట్నం గురువారం రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ పార్లమెంటరీ జిల్లా ఎలక్షన్ కార్యాలయాలను బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నరసాపురం పార్లమెంట్ జిల్లా ఆఫీసు నుండి ఆడియో ద్వారా ప్రారంభం చేశారు. ఈ సందర్భంలో మచిలీపట్నం పార్లమెంటరీ జిల్లా కార్యాలయాన్ని స్థానిక రామానాయుడుపేట లేడీ యాంప్తిల్ స్కూల్ ఎదురువీధిలో ఏర్పాటు చేశారు. మచిలీపట్నం పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు గుత్తికొండ రాజబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పార్లమెంటు క్రస్ట్ క్లస్టర్ ఇంచార్జ్ ఉప్పలపాటి శ్రీనివాస రాజు, జిల్లా ఇన్చార్జి ఉన్నమట్ల కబర్ధి, జిల్లా అధ్యక్షులు గుత్తికొండ, రాజబాబు, మచిలీపట్నం అసెంబ్లీ ఇంచార్జ్ సోడిశెట్టి బాలాజీ, జిల్లా కార్యదర్శులు జిల్లా బాధ్యులు మండల అధ్యక్ష కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథి శ్రీనివాసరాజు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికలు వరకు నాయకులు కార్యకర్తలు అందరూ పూర్తి సమయం ఇచ్చి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. పొత్తుల విషయం జాతీయ పార్టీ చూసుకుంటుందని, పొత్తులు ఉన్న లేకపోయినా రాష్ట్రంలో అన్ని అసెంబ్లీ పార్లమెంటు స్థానాల్లో పనిచేసి పార్టీని విజయపథంలో నడిపించడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. జిల్లా ఇంచార్జ్ కపర్ది మాట్లాడుతూ మండల కమిటీలు వారు బూత్ కమిటీలు లేనిచోట ప్రతి బూతులో కనీసం ఇద్దరితోనైనా కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కూనప రెడ్డి శ్రీనివాస్, ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి, ఎన్ రాము, విన్నకోట సుబ్బారావు ఘంటా సతీష్, వై వి ఆర్ పాండురంగారావు, సూరిశెట్టి హరికృష్ణ, మతి వెంకటేశ్వరరావు, దోవారి ధనలక్ష్మి, అభినందన, పణీ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

